teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 199 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 15 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఈ నెల 18న గచ్చిబౌలిలో ఫిఫా ఫుట్‌బాల్ ఫ్రెండ్లీ మ్యాచ్

### మ్యాచ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 18న గచ్చిబౌలి స్టేడియంలో ఇండియా - మలేషియా మధ్య జరగనున్న ఫిఫా ఫుట్‌బాల్ ఫ్రెండ్లీ మ్యాచ్ పోస్టర్‌ను గురువారం ఆయన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాస రాజు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, మధుయాష్కీ గౌడ్, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన విజయోత్సవాల పై

## సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా

### ఏడాదిపాటు చేసిన అభివృద్ధి పనులు

హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ప్రజాపాలన విజయోత్సవాల పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈ ఏడాది పాలనా కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో నవంబర్ 14 నుంచి

మిగతా 2 లో



# హైడ్రా పేరుతో ఆగమాగం..

# మూసి పేరుతో మోసం..

## కాంగ్రెస్ సంవత్సర పాలనపై మావోయిస్టుల లేఖ కలకలం

ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కిందని లేఖలో మండిపాటు

భూములను కొల్లగొట్టేందుకు పథకం పన్నారని విమర్శలు

ప్రజా వ్యతిరే విధానాలపై ఉద్యమించాలని పిలుపు

జగన్ పేరిట బహిరంగ లేఖ విడుదల



తెలంగాణ బ్యూరో, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా కాంగ్రెస్ సంవత్సర పాలనపై మావోయిస్టుల లేఖ రాయడం సంచలంగా మారింది. రేవంత్ రెడ్డి బుల్డోజర్ పాలనపై మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ బహిరంగ లేఖను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కార్పోరేట్ల కోసం పనిచేస్తుందని మండిపడ్డారు. పౌరుల ప్రాథమిక హక్కులను హరించి వేస్తూ హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పేరుతో విధ్వంసానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు రైతుల భూములను కొల్లగొట్టేందుకు పథకం పన్నారని విమర్శించారు. కుట్ర పూరితంగా కార్పొరేట్లకు మేలు చేసేలా రేవంత్ పాలన ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరే విధానలపై ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## కోచింగ్ ఇన్‌స్టిట్యూట్స్ నియంత్రనకు కొత్త మార్గదర్శకాలు

### కోర్సుల సమాచారాన్ని తప్పనిసరిగా వెల్లడించాలి

### సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ వెల్లడి



తల్లిదండ్రులు మరియు అభ్యర్థులు తప్పుదోవ పట్టించకుండా నిరోధించడానికి అన్ని కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు తమ విద్యార్థులు మరియు కోర్సులకు సంబంధించిన సంబంధిత సమాచారాన్ని తప్పనిసరిగా వెల్లడించాలని సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ మార్గదర్శకం జారీ చేసింది.

న్యూ ఢిల్లీ, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): వివిధ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు ఉపయోగించే, తప్పుదారి పట్టించే ప్రకటనలకు వ్యతిరేకంగా వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి

మిగతా 2 లో




## టీజీపీఎస్సీ వెబ్‌సైట్లో గ్రూప్-4 ప్రొవిజనల్ లిస్టు

### ప్రొవిజినల్ జాబితాను ప్రకటించిన టీజీపీఎస్సీ

హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): గ్రూప్-4 పరీక్ష రాసి ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ తెలిపింది. ప్రొవిజనల్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు అధికారికంగా వెల్లడించారు. మొత్తంగా 8,084 మంది అభ్యర్థుతో ప్రొవిజనల్ జాబితాను టీజీపీఎస్సీ

మిగతా 2 లో

తనను ఏదో ఒక కేసులో అరెస్ట్ చేసేందుకు

## కాంగ్రెస్ యత్నం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): తనను ఏదో ఒక కేసులో అరెస్ట్ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోం దన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ఈ నేపథ్యంలో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్

మిగతా 2 లో

## కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు అవసరంలేదు

### సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు మాకు అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి

మిగతా 2 లో





## రాష్ట్రంలో అండర్-18 మాక్ అసెంబ్లీ కార్యక్రమం

లీడర్ ఆఫ్ ది హౌస్, లీడర్ ఆఫ్ ది అపొజిషన్‌స్కి సమాన అవకాశాలు

21 ఏళ్ల వారికి ఎన్నికల్లో పోటీ అవకాశానికి చట్ట సవరణ

సభను సమర్థవంతంగా నడిపే బాధ్యత స్పీకర్‌పై ఉంటుంది

మాక్ అసెంబ్లీని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

2

## హోంగార్డుల తరహాలో ట్రాన్స్‌జెండర్ల సేవలు

### ట్రాఫిక్ నియంత్రణ వినియోగానికి సీఎం ఆదేశాలు

### డ్రంక్ అండ్ డ్రైవ్‌లోనూ ఉండనున్న వారి సేవలు



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): సిగ్నల్ జంపింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వెళ్లే వారిని నిరోధించేందుకు హోంగార్డుల తరహాలో ట్రాన్స్‌జెండర్ల సేవలు వినియోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. నగరంలో నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్‌లోనూ వారి సేవలను వినియోగించుకోవాలని ఆయన

మిగతా 2 లో

## పసుపు బోర్డు ఏర్పాటుకై కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

### ప్రధాని ప్రకటించిన మాటను నిలబెట్టుకోవాలి



తెలంగాణ బ్యూరో, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలని, పసుపు రైతుల చిరకాల ఆకాంక్షను కేంద్రం గౌరవించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. గతేడాది అక్టోబర్‌లో ప్రధాని

మిగతా 2 లో

## ఫిబ్రవరి వరల్డ్ సమ్మిట్‌లో మీడియా నిపుణులు చేరాలి




### మీడియా నిపుణులను కోరిన I&B సెక్రటరీ

న్యూ ఢిల్లీ, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): వచ్చే ఏడాది ఫిబ్రవరి 5 నుంచి 9వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌లో పాల్గొనాల్సిందిగా గేమింగ్,

మిగతా 2 లో

## ఈనెల 16వ నుంచి జిల్లాల్లో పర్యటించనున్న టీపీసీసీ చీఫ్

### పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పర్యటనలు



తెలంగాణ బ్యూరో, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ఈనెల 16వ తేదీ నుంచి తాను జిల్లాల్లో పర్యటించబోతున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పర్యటిస్తానన్నారు. మొదటి పర్యటన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి

మిగతా 2 లో

# అంశాలపై సీఎస్ శాంతికుమారి కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు

## పలు అంశాలపై శాంతికుమారి కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో వీడియో సమీక్షా



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): గ్రూప్-3 పరీక్షల ఏర్పాట్లు, వరి-పత్తి కొనుగోళ్ల పురోగతి, కొత్త నర్సింగ్, పారామెడికల్ కాలేజీల ప్రారంభం, సామాజిక ఆర్థిక సర్వే తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 5.36 లక్షల మంది విద్యార్థులు గ్రూప్-3 పరీక్షలకు హాజరవుతున్నారని సీఎస్ పేర్కొన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు టీజీపీఎస్సీ ద్వారా విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. గ్రూప్-1 పరీక్షల మాదిరిగానే గ్రూప్-3 పరీక్షలను కూడా సజావుగా, సక్రమంగా నిర్వహించేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలు స్వయంగా పర్యవేక్షించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద విస్తృత ఏర్పాట్లు ఉండేలా చూడాలని, ఫూల్ ప్రూఫ్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి పరీక్షల నిర్వహణకు కమిషన్ చేసిన ఏర్పాట్లను సంక్షిప్తంగా వివరించారు. పరీక్షలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కలెక్టర్లకు అవసరమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రస్తావిస్తూ, కలెక్టర్లు వరిధాన్యం రాకను ప్రతిరోజూ నిశితంగా పరిశీలించాలని వరి దిగుబడికి అనుగుణంగా కొనుగోళ్లు జరిగేలా జాగ్రత్త వహించాలన్నారు. ఈ సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా వరి దిగుబడి వస్తున్నందున క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. గోదాములకు ధాన్యం రవాణా చేయాలని, త్వరగా చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్లను కోరారు. ప్రత్యేక అధికారులు తమ నిర్దేశిత జిల్లాల్లో వరి తరలింపును పర్యవేక్షించాలని, సిబ్బందికి అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా సమస్యలను పరిష్కరించి రైతుల్లో విశ్వాసాన్ని నింపాలని, అధికారులందరూ తప్పనిసరిగా ప్రతిరోజూ కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆమె ఆదేశించారు. కొత్తగా మంజూరైన నర్సింగ్, పారామెడికల్ కాలేజీలకు సంబంధించి మిగిలిపోయిన మ-రమ్మతు పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సామాజిక ఆర్థిక కులాల సర్వే సజావుగా జరిగినందుకు కలెక్టర్లను ఆమె అభినందించారు.

## తనను ఏదో ఒక కేసులో అరెస్ట్ చేసేందుకు కాంగ్రెస్ యత్నమ్



మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణభవన్‌లో గురువారం పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. లగచర్ల ఘటనకు సంబంధించిన రిమాండ్ రిపోర్టులో కేటీఆర్ పేరు ఉండటంతో దీనిపై పార్టీ నేతలు చర్చించారు. ఒకవేళ కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే భవిష్యత్ కార్యచరణపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేసింది. నన్ను అరెస్ట్ చేసేందుకు పలు డ్రామాలకు తెరలేపుతున్నారు. ఏదో ఒక కేసులో నన్ను అరెస్ట్ చేసేందుకు రేవంత్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి. పోరాటాలు మనకేమీ కొత్త కాదు అని నేతలకు సూచించారు. మరోవైపు లగచర్ల కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీష్ మీడియాతో మాట్లాడుతూ కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయించారు. కొడంగల్ నుంచే ప్రజాపాలన మీద తిరుగుబాటు మొదలైంది. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి ఇదే నిదర్శనం. మీకు ఓటేస్తే మేలు జరుగుతుందనుకుంటే పాపానికి లగచర్ల గ్రామం భూములను గుంజుకోవడమే నువ్వు చేసే మేలా?. కాంగ్రెస్ నాయకులు అబద్దాలు వల్లే వేస్తున్నారు. ఎక్కడ ఏం జరిగినా బీఆర్ఎస్‌పై పెడుతున్నారన్నారు. రేవంత్ సొంత నియోజకవర్గంలో తమ భూముల కోసం గిరిజనులు పోరాటం చేస్తే అది కూడా బీఆర్ఎస్ చేసిందనే అంటున్నారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడడం ప్రతిపక్షాలుగా మా బాధ్యత అన్నారు. మాపై కోపం ఉంటే మమ్మల్ని అరెస్ట్ చేయండి. కానీ అమాయక గిరిజన రైతులపై కేసులెలా పెడతారని ప్రశ్నించారు. వెంటనే గిరిజన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? అని మండిపడ్డారు.

## ప్రజాపాలన విజయోత్సవాల పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా

మొదటి పేజీ తరువాయి

డిసెంబర్ 9 వరకు వివిధ కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించ తలపెట్టింది. ఈ విజయోత్సవాల్లో భాగంగా వరంగల్, కరీంనగర్, మహబూబ్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నారు. ఈ నెల 19న వరంగల్ లో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభ వేదికగా 22 జిల్లాల్లో ఇందిరామహిళాశక్తి భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. కాగా డిసెంబర్ 7, 8, 9వ తేదీల్లో విజయోత్సవ ముగింపు సభలు జరపనున్నారు. 7వ తేదీన ట్యాంక్ బండ్ మీద, 8న సచివాలయంలో, 9న నెక్లెస్ రోడ్ వేదికగా ఉత్సవాలను నిర్వహించనున్నారు. కాగా చివరి రోజైన డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ ఉత్సవాలపై సీఎం గురువారం ఆయన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

## టీజీపీఎస్సీ వెబ్‌సైట్లో గ్రూప్-4 ప్రొవిజనల్ లిస్టు

ప్రకటించింది. మీ ఫలితాల కోసం ఈ లింక్ క్లిక్ చేయండి. https://www.tspsc.gov.in సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయినవారు ఉద్యోగం వస్తుందని చాలా రోజులుగా ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. అయితే వీరికి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నవంబర్ 14న ఫలితాలు వస్తాయని భరోసా ఇచ్చారు. ఇప్పుడు ఫలితాలు వెల్లడి అవ్వడంతో అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మ్మొదట ఫిబ్రవరి 3 2023 తెలంగాణలో 8,180 గ్రూప్-4 ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. మొత్తం 9,51,321 దరఖాస్తు చేసినట్లు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. అయితే 2023 జులైలో ఇందుకు సంబంధించిన పోటీ పరీక్ష తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. మ్మొత్తానికి ఇప్పుడు ఫలితాలు వచ్చాయి.

## కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు అవసరంలేదు

మొదటి పేజీ తరువాయి

ఉంటుందన్నారు. ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది మా డిమాండ్ అన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశాం. సీఎం విచారణ కోరారా? అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని తెలిపారు. వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని తెలిపారు. కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు మాకు అవసరం లేదన్నారు. వారి హయాంలో ప్రధాని తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్ కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీద దాడి తప్పు. కానీ గ్రామస్తుల మీద అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో జరిగిన ఘటన. ఆయన తన ప్రజలతో మాట్లాడాలని తెలిపారు.

## హెూంగార్డుల తరహాలో ట్రాన్స్‌జెండర్ల సేవలు

మొదటి పేజీ తరువాయి

సూచించారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందుల నియంత్రణకు ట్రాన్స్‌జెండర్ల నియమించడంపై దృష్టి సారించాలని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో నిర్ణయించిన విధంగా తొలి దశలో రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాన్స్ జెండర్లను నియమించాలని, తద్వారా తాగి వాహనాలు నడపే వారి సంఖ్యను తగ్గించవచ్చని అన్నారు. వారికి హెూంగార్డ్ తరహాలో జీత భత్యాలను సమకూర్చేలా విధివిధానాలు రూపొందించాలని, ప్రత్యేక డ్రెస్ కోడ్ రూపొందించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా ప్రయోగాత్మకంగా నిర్ణయాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి అదేశించారు.



## పసుపు బోర్డు ఏర్పాటుకై కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

మొదటి పేజీ తరువాయి



ప్రకటించిన మాటను నిలబెట్టుకోవాలని తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని ఆ లేఖలో కోరారు. రాష్ట్రంలో పసుపు పండించే జిల్లాలలో నిజామాబాద్ ప్రధానమైనమైందని, గత పదేళ్లుగా పసుపు మద్దతు ధర కోసం జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు కోసం రైతులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారని తెలిపారు. పసుపు సాగు విస్తీర్ణం పెంచడానికి, పసుపు అనుబంధ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి, ఎగుమతి చేసే అవకాశాలను కల్పించాలని రైతులు కోరుకుంటున్నారని, రైతుల సంక్షేమం కోసం పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో 3,300 ఎకరాల్లో కొబ్బరి తోటలు సాగులో ఉన్నాయని, అందులో అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడం జిల్లాలో 1,757 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 696 ఎకరాల్లో 75 శాతం కొబ్బరితోటలు సాగులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ జిల్లాలో కొబ్బరి రైతుల ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, కొబ్బరి తోటల అభివృద్ధి కోసం భద్రాద్రి కొత్తగూడెంలో రీజనల్ కొకనట్ డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని తుమ్మల కేంద్రాన్ని లేఖ ద్వారా కోరారు. కొబ్బరి బోర్డు ద్వారా రైతులకు అంతర పంటలు, మిశ్రమ పంటల విషయంలో చీడపీడల నివారణలో సాంకేతిక సలహాలు అందించడానికి అవకాశం ఉందని అన్నారు. విలువ ఆధారిత ఉత్పత్తులు నాణ్యమైన కొబ్బరి మొలకలను నూతన వంగడాలను అందించడానికి అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 91,200 హెక్టార్లలో పామాయిల్ సాగు చేస్తున్నారని, ప్రతి ఏడాది 40వేల హెక్టార్లలో సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి ప్రణాళికలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. త్వరలోనే పామ్ ఆయిల్ సాగులో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ ఫామ్ రీసెర్చ్ సంస్థ ప్రతినిధులతో చొరవ తీసుకుని తెలంగాణలో ప్రాంతీయ ఆయిల్ ఫామ్ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే రైతులకు శాస్త్రీయ, సాంకేతిక సలహాలు, సూచనలను అందిస్తుందని మంత్రి లేఖ ద్వారా కేంద్రాన్ని కోరారు.

## ఫిబ్రవరి వరల్డ్ సమ్మిట్‌లో మీడియా నిపుణులు చేరాలి

మొదటి పేజీ తరువాయి

యానిమేషన్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగ నిపుణులు, నిపుణులకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు విజ్ఞప్తి చేశారు. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రపంచ స్థాయిలో ఇదే మొదటిదని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఇండియా గేమ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ (ఐజిడిసి) లో సెక్రటరీ మాట్లాడుతూ, హై ప్రొఫైల్ ఈవెంట్ మొత్తం మీడియా మరియు ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమ కోసం ప్రపంచంలోనే అతిపెద్ద కన్వర్జెన్స్ ఈవెంట్ అని అన్నారు. ప్లీనరీ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని, పలువురు మంత్రులు కూడా పాల్గొంటారని కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమం భారతీయ ప్రతిభను ప్రపంచానికి చాటి చెబుతుందని, ప్రపంచ పెట్టుబడిదారులను దేశానికి తీసుకువస్తుందని అన్నారు. భారతదేశం గేమింగ్ పరిశ్రమను సూర్యోదయ పరిశ్రమగా మాత్రమే కాకుండా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమగా కూడా చూస్తుందని మిస్టర్ జాజు చెప్పారు.

## కోచింగ్ ఇన్‌స్టిట్యూట్స్ నియంత్రనకు కొత్త మార్గదర్శకాలు

మొదటి పేజీ తరువాయి



నిధి ఖరే న్యూఢిల్లీలో మార్గదర్శకాల సమితిని విడుదల చేశారు. మార్గదర్శకాల ప్రకారం కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు దాని పనితీరుకు సంబంధించి ఏదైనా నిరాకరణ మరియు స్పష్టీకరణను ప్రముఖంగా ప్రదర్శించవలసి ఉంటుంది, అయితే మైనర్ అభ్యర్థులు ఎంపిక చేసిన తర్వాత మాత్రమే ఫోటోగ్రాఫ్ మరియు టెస్టిమోనియల్‌లను ఉపయోగించడానికి సమ్మతి అవసరం. మార్గదర్శకాల ప్రకారం, సంస్థలు తమ సేవలు, సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాలను కూడా ఖచ్చితంగా ప్రకటించాలి. మార్గదర్శకాలు కోచింగ్, కోచింగ్ సెంటర్ మరియు ఎండోర్సర్ యొక్క స్పష్టమైన నిర్వచనాలను ఏర్పాటు చేశాయి. తప్పుడు మరియు ధృవీకరించని క్లెయిమ్‌లు, గ్యారెంటీలు మరియు సక్సెస్ రేట్‌లకు వ్యతిరేకంగా ప్రకటనలకు వ్యతిరేకంగా కార్యదర్శి మరింత హెచ్చరించారు. గత ఏడాది సివిల్ సర్వీసెస్ పరీక్షలో తొమ్మిది యుపిఎస్‌సి కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు మె-ుత్తంగా 2 వేల 600 ఎంపికలను క్లెయిమ్ చేశాయని, అయితే ఆ సంవత్సరంలో కేవలం 1 వేల మంది అభ్యర్థులు మాత్రమే ఎంపికయ్యారని ఆమె పేర్కొన్నారు. సీసీపీఏ ఇప్పటివరకు 45 యూపీఎస్సీ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు నోటీసులు జారీ చేసింది మరియు తప్పుదారి పట్టించే ప్రకటనల కోసం 56 లక్షల రూపాయలకు పైగా జరిమానా విధించింది. పునరావృత ఉల్లంఘనలు అధిక జరిమానాలు మరియు సస్పెన్షన్‌కు దారి తీయవచ్చు. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు తప్పనిసరిగా ప్రో-యాక్టివ్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని కలిగి ఉండాలి. గత ఏడాది సెప్టెంబర్ నుండి ఈ ఏడాది ఆగస్టు వరకు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ జోక్యంతో ఇన్‌స్టిట్యూట్‌లు ఇప్పటివరకు కోటి రూపాయలకు పైగా రీఫండ్ చేయబడ్డాయి. ఈ మార్గదర్శకాలు వినియోగదారునికి మరింత మెరుగ్గా తెలియజేయడానికి పారదర్శకత మరియు నిజాయితీని తీసుకువస్తాయని సెక్రటరీ హైలైట్ చేశారు.

## రాష్ట్రంలో అండర్-18 మాక్ అసెంబ్లీ కార్యక్రమం



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర అసెంబ్లీలో లీడర్ ఆఫ్ ది హౌస్, లీడర్ ఆఫ్ ది అపొజిషన్ ఇద్దరికీ సమాన అవకాశాలు ఉంటాయని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సభను సమర్థవంతంగా నడిపే బాధ్యత స్పీకర్‌పై ఉంటుందన్నారు. సభలో ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం విపక్షాల బాధ్యత అని పేర్కొన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్టీ (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) కార్యాలయ ప్రాంగణంలో విద్యార్థులు అండర్-18 మాక్ అసెంబ్లీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మాక్ అసెంబ్లీ వంటి సమావేశాలు సమాజానికి చాలా అవసరమని తెలిపారు. శాసన సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, సమాధానాలు, ఇతర అంశాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. విపక్షాలు ఆందోళన చేసినా ప్రభుత్వం సమన్వయంతో సభను నడిపించేలా చూడాలి. కానీ దురదృష్టవశాత్తు ఈరోజుల్లో కొందరు సభను ఎలా వాయిదా వేయాలా అనే విధంగా చేస్తున్నారు. చైల్డ్రన్ మాక్ అసెంబ్లీని స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన మీ అందరినీ అభినందిస్తున్నా. జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ రెవల్యూషన్ తీసుకొచ్చారు. వారి వల్లే మనకు సమాజంలో ఇవాళ అవకాశాలు వచ్చాయి. దేశంలో నిర్బంధ విద్య అమలు చేసేందుకు సోనియా గాంధీ, మన్మోహన్ ఎంతో సింగ్ కృషి చేశారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కును అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీది. ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేసేందుకు 25 ఏళ్ల వయసు నిబంధన ఉంది. ఓటు హక్కు పొందేందుకు వయోపరిమితి 21 సంవత్సరాల నుంచి 18ఏళ్లకు తగ్గించారు. అదే విధంగా అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గించాల్సిన అవసరముంది. 21 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తూ చట్ట సవరణ చేయాలి. దీని వల్ల యువత రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉంటుంది. 21 ఏళ్లు నిండిన వారు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా పనిచేస్తున్నప్పుడు 21 ఏళ్లు నిండిన వారు శాసనసభ్యులుగా కూడా రాణిస్తారని బలంగా నమ్ముతున్నా. చిల్డ్రన్ మాక్ అసెంబ్లీలో ఇలాంటి బిల్స్‌ను పాస్ చేయడం అభినందనీయం అని తెలిపారు.

# ఈనెల 16వ నుంచి జిల్లాల్లో పర్యటించనున్న టీపీసీసీ చీఫ్

మొదటి పేజీ తరువాయి

మొదలు పెడతామన్నారు. 18న మెదక్ పార్లమెంట్‌లో నియోజకవర్గంలో పర్యటిస్తానన్నారు. ఈ పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ త్వరలో రిలీజ్ చేయనున్నట్లు చెప్పారు. గురువారం భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా అబిడ్స్ సర్కిల్ వద్ద నెహ్రూ విగ్రహానికి మాజీ ఎంపీ వీహెచ్, తదితరులతో కలిసి మహేశ్ కుమార్ గౌడ్ నివాళి అర్పించారు. అనంతరం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ లగచర్ల ఘటన వెనుక కుట్ర కోణం ఉందని, దీని వెనుక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. లగచర్ల ఘటనపై టి.పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఓర్వలేకే ఇలాంటికుట్రలు:**

ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని తీసుకున్నా వాటిని తప్పుపట్టడమే పనిగా బీఆర్ఎస్, బీజేపీలు వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. మొన్న మూసీ పునరుజ్జీవంపై విమర్శలు చేశారని ఇప్పుడు లగచర్ల ఫార్మాపై విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇలాంటి ఘటనలను ప్రోత్సహిస్తున్నారన్నారు. లగచర్ల ఘటన వెనుక ఎవరున్నా వదిలిపెట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు.



**ఏడాది పాలనపై విజయోత్సవాలు:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎలాంటి భేషజాలు లేవు. ఏమైనా తప్పులు జరిగితే సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ అటువంటిది ఏమీ లేకుండా కేవలం రాజకీయాలు, మీ అవసరాల కోసం ప్రజలను రెచ్చగొడితే చర్యలు తప్పవన్నారు. పోలీసులు విచారణలో ఎవరు దోషులుగా ఎవరు తేలితే వారిని ఉపేక్షించవద్దన్నారు. అభివృద్ధికి ఆటంకం కలిగితే మన తర్వాతి తరాలు బాధలు పడతాయన్నారు. మేము తప్పు చేస్తే నిలదీయండి. అంతే తప్ప అభివృద్ధి నిరోధకులుగా మారవద్దన్నారు. కార్యకర్తల కృషి వల్లే పార్టీ అధికారంలోకి వచ్చిందని ఏడాది పాలన ఉత్సవాలను ప్రతి కార్యకర్త జరుపుకుంటారన్నారు. పార్టీ పరంగా రేపటి నుంచి విజయోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. పార్టీ, ప్రభుత్వం తరపున కార్యక్రమాలు ఉంటాయన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఫుల్ స్టాపేనా

ఒక వైపు రష్యా–ఉక్రెయిన్ యుద్ధం.. మరోవైపు, మిడిల్ ఈస్ట్‌లో ఇజ్రాయెల్ యుద్ధం.. ఇక, ఆసియాలో నార్త్ కొరియా, చైనాల రెచ్చగొట్టే చర్యలు.. ఇన్ని ఉద్రిక్తతల మధ్య మూడో ప్రపంచ యుద్ధం తప్పదేమో అనుకునే టైమ్‌లో అమెరికాలో ట్రంప్‌కు పెద్దన్న సీటు దక్కింది. తన విక్టరీ మెసేజ్‌లో కూడా నేను యుద్ధాలు చేయడానికి రావట్లేదు యుద్ధాలు ఆపేది నేనే అంటూ ట్రంప్ హామీ ఇచ్చారు. అయితే, తన ప్లాన్ ఏంటో ట్రంప్ క్లారిటీ ఇవ్వలేదుమళ్లీ అధికారంలోకి వస్తా.. యుద్ధాలు ఆపేస్తానని ఎన్నికల ప్రచారంలో వాగ్దానాల మోతమోగించారు డొనాల్ట్ ట్రంప్. నిజానికి, ట్రంప్ గెలుపులో వార్ డీల్ కీలక పాత్ర పోషించిందనడంలో సందేహం లేదు. ప్రస్తుతం ప్రపంచం ఉన్న పరిస్థితుల్లో యుద్ధాలు జరగాలని ఎవ్వరూ, ఏ దేశమూ కోరుకోవట్లేదు. ముఖ్యంగా, అమెరికన్లు శాంతి కావాలని ఆందోళనలు కూడా చేపట్టారు. బైడెన్ ప్రభుత్వం యుద్ధాల విషయంలో తీసుకున్న నిర్ణయాలతో అసహనానికి గురైన అమెరికన్లు, ఎన్నికలకు ముందు భారీగా నిరసనలు చేశారు.ట్రంప్ విజయంలో మస్క్ పాత్రను పక్కన పెడితే.. అమెరికన్లలో పెరిగిన అసంతృప్తి కూడా డెమొక్రాటిక్ పార్టీ పరాజయానికి కారణం అయ్యింది. యుద్ధాన్ని ఆపుతానని చెప్పిన ట్రంప్ గెలిచారు. ఇక, అమెరికా విదేశాంగ విధానంలో భారీగా మార్పులు చేయాలని మొదటి నుంచి చెబుతున్న ట్రంప్.. వలసలు, వ్యాపారం, ఆర్థిక, సైనిక వ్యవహారాల్లో విధానపరమైన ఛేంజస్ తీసుకొచ్చే పనితో పాటు? ముఖ్యంగా, యుద్దాలను ఆపడాన్ని కీలకంగా పరిగణించారు. కేవలం 24 గంటల్లోనే రష్యా?ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపుతానని మాట ఇచ్చారు. విజయం సాధించాక ట్రంప్ ఇచ్చిన స్పీచ్‌లో.. కొత్తగా యుద్ధాలు స్టార్ చేయను.. ప్రపంచంలో ఇప్పుడు జరుగుతున్న యుద్ధాలను ఆపుతానని చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి, యుద్ధాలు వంటి అంశాల్లో ట్రంప్ కీలక నిర్ణయాలు తీసుకుంటారనడంలో సందేహం లేదు. స్పష్టమైన వివరాలు చెప్పకపోయినా, ట్రంప్ విదేశాంగ విధానం గురించి ప్రపంచానికి అనుభవం ఉంది. గత ట్రంప్ అధికారంలో అమెరికా శత్రు దేశాలైన రష్యాతో పాటు చైనా, నార్త్ కొరియాలకు కూడా ట్రంప్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. అయితే, ఎన్ని షేక్ హ్యాండ్‌లు, ఎన్ని హ్యాండ్‌లు ఇచ్చినా.. అమెరికాకు 'అమెరికా ఫస్ట్' అనేది మాత్రమే అత్యంత ముఖ్యమైన విదేశీ విధానం. అందుకే, 2017 నుంచి 2021 మధ్య కాలంలో ట్రంప్ పాలన.. ఇటీవల, ఎన్నికల ప్రచారంలో ఆయన చెప్పిన మాటల ఆధారంగా ట్రంప్ విదేశాంగ విధానంపై ఎలా ఉండబోతుందనేది కొంత అంచనా వేయొచ్చు. ముఖ్యంగా, ఉక్రెయిన్–రష్యా యుద్ధాన్ని ఆపడంలో ఏం చేస్తారన్నది ఊహించొచ్చు.రష్యాతో శాంతి చర్చలకు రావాలనే షరతుతోనే ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా చేయాలన్నది గతంలో ట్రంప్ డిమాండ్. దీనితో పాటు, శాంతి చర్చలకు పుతిన్‌ను ఒప్పించాలంటే.. ఉక్రెయిన్‌ను నాటో కూటమిలో చేర్చుకోమని యూరప్ దేశాలు కచ్చితంగా చెప్పాల్సి ఉంది. అలాగే, రష్యా ఆక్రమించిన ఉక్రెయిన్ భూభాగాన్ని తిరిగి ఉక్రెయిన్‌కు అప్పగించాలి. ఇందులో భాగంగా, ప్రస్తుతం ఫ్రంట్ లైన్స్ ఆధారంగా చర్చలు జరపాల్సి ఉంది. అయితే, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో తనకున్న స్నేహం, మస్క్‌తో ఉన్న బిజినెస్ డీలింగ్ కారణంగా ఉక్రెయిన్ లొంగిపోవాలనే విధంగానే ట్రంప్ డీల్ చేసే అవకాశం ఉంది. అయితే, ఇది యూరప్‌ను ప్రమాదంలోకి నెట్టేస్తుందనడంలో సందేహం లేదు. దీనికి, ఉక్రెయిన్ కూడా ఒప్పుకునే ఛాన్స్ తక్కువే.అయితే, యుద్ధం ఆపేయడానికి 'అమెరికా ఫస్ట్' అనే ట్రంప్ విధానం నాటో భవిష్యత్‌కు సంబంధించి వ్యూహాత్మక సమస్యలకు దారితీస్తుందని నిపుణులు ఇప్పటికే సూచించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా ఏర్పడిన వివిధ దేశాల సైనిక కూటమే ఈ నాటో. అయితే, అమెరికా డబ్బులతో యూరప్ దేశాలు ఉచితంగా రక్షణ పొందుతున్నాయని నాటో కూటమిపై ట్రంప్ చాలా సార్లు విమర్శలు గుప్పించారు. అందుకే, నాటో కూటమి నుంచి అమెరికా బయటకొచ్చే విధంగా ట్రంప్ చర్యలు ఉంటాయనే వాదన కూడా ఉంది.ఇక, ఇదే జరిగితే, ఈ వందేళ్ల కాలంలో అట్లాంటిక్ దేశాల మధ్య రక్షణకు సంబంధించిన సంబంధాల్లో ఇదో కీలక మార్పును తెస్తుందనడంలో సందేహం లేదు. అయితే, ట్రంప్ వ్యూహంలో నాటో కూటమి నుంచి వైదొలగే అంశం ఉండదన్నది బలంగా వినిపిస్తున్న మాట. ఇది నిజయం కూడా. అందుకే, రక్షణ వ్యవహారాల్లో సభ్య దేశాలు కేటాయించే నిధుల వాటాల్లో మార్పులు తీసుకురావడం వరకే ట్రంప్ మార్పులు చేసే అవకాశం ఉంది. దీనితో, యూరప్ దేశాల్లో అసంతృప్తి వచ్చినప్పటికీ, ఉక్రెయిన్‌కు సహాయం అందించడంలో వాటిని కాస్త దూరం చేయడంలో ట్రంప్ విజయం సాధిస్తారు. ఈ పరిణామం వల్ల, నాటో దేశాలపై ఆధారపడిన ఉక్రెయిన్ బలవంతగానైనా యుద్ధం నుండి విరమించుకోవాల్సి వస్తుంది.ఇక, పశ్చిమాసియాలోనూ శాంతిని నెలకొల్పుతానని ట్రంప్ హామీ కూడా ఇక్కడ ప్రత్యేకంగా నిలుస్తుంది. గాజాలో ఇజ్రాయెల్–హమాస్, లెబనాన్‌లో ఇజ్రాయెల్–హిజ్బుల్లా మధ్య యుద్ధాలను ఆపేస్తానని ట్రంప్ మాట ఇచ్చారు. కానీ, ఎలా చేస్తారన్నది చెప్పలేదు. ఒకవేళ జో బైడెన్ స్థానంలో ట్రంప్ అధికారంలో ఉండుంటే.. హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేయడానికి సాహసించేది కాదని ట్రంప్ చాలా సార్లు అన్నారు. ఎందుకంటే, హమాస్‌కు నిధులు చేకూర్చే ఇరాన్‌పై ఒత్తిడి తీసుకువచ్చేవాడినని ఆయన తెలిపారు. ఇవన్నీ చూస్తుంటే, తిరిగి పాత ఒప్పందాల వైపు ట్రంప్ మొగ్గుచూపుతున్నారని అర్థమవుతోంది. అంటే, ఇరాన్ అణు ఒప్పందం నుంచి అమెరికా వైదొగలడం, ఇరాన్‌పై కఠిన ఆంక్షలు విధించడం, ఆ దేశానికి చెందిన అత్యంత శక్తిమంతమైన సైనిక కమాండర్ జనరల్ సులేమానీని చంపడం వంటి ఇజ్రాయెల్ అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఎందుకంటే, ట్రంప్ మొదటి హయాంలో కూడా ఇజ్రాయెల్‌కు అనుకూలంగా అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఇజ్రాయెల్ రాజధానిగా జెరూసలెం ను గుర్తించి యూఎస్ రాయబార కార్యాలయాన్ని అక్కడికి మార్చారు ట్రంప్.ఇక, ఇప్పటి వరకు వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్‌కు దొరికిన బెస్ట్ ఫ్రెండ్ ట్రంప్ అని ఇటీవల ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కూడా తెగ సంబరపడ్డారు. అయితే, ట్రంప్ విధానాలతో మిడిల్ ఈస్ట్‌లో అస్థిరత నెలకొందని కొందరు విమర్శకులు అంటున్నారు.

# గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా పగడ్బందీగా నిర్వహించాలి

**జిల్లాలో పరీక్షకు హాజరుకానున్న అభ్యర్థులు 2173 అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్రంకు రావాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): టీజీపీఎస్సీ గ్రూప్ – 3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టిజీపీఎస్సీ గ్రూప్–3 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంటల్ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావుతో కలసి ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 7 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 9 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 2173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరువుతున్నట్లు తెలిపారు. 9 మంది పరిశీలకులు, చీఫ్ సూపరింటెండెంట్స్ 9, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 3, డిపార్ట్మెంటల్ అధికారులు 10, ఇన్విజిలేటర్లు, ఫ్లోర్ ఇన్విజిలేటర్లు 120 లను నియమించినట్లు తెలిపారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ పోలీస్ ఎస్కార్ట్ భద్రతతో తరలించడానికి క్లోస్డ్ వాహనాలు ఏర్పాటుతో పాటు ఇద్దరినీ రూటు అధికారులను నియమించామని తెలిపారు. 8 మంది దివ్యాంగ అభ్యర్థులు పరీక్ష కు హాజరవుతున్నారని వారికి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారిని స్క్రైబ్స్ గా నియమించనున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేక గదిని కేటాయించాలని, వారికి అదనంగా 50 నిమిషాలు సమయం ఇవ్వాల్సి ఉందని అన్నారు. పరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని సూచించారు. ప్రతి 30 నిమిషాలకు బెల్ కొట్టాలని, ముగింపుకు 5 నిమిషాల ముందు వార్నింగ్ బెల్ కొట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలన్నారు. అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని వైద్యాధికారికి సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను నిశిత పరిశీలన తదుపరి అనుమతించాలని, తనిఖీ కొరకు పురుషులకు, మహిళలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం ముందర, చీఫ్ సూపరింటెండెంట్ హాలు, పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతి అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి వ్యర్దాలు, పేపర్లు లేకుండా పరిశుభ్రం చేయాలని అన్నారు. ప్రశాంత వాతావరణం కోసం అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, అలాగే పరీక్షా కేంద్రం పరిసరాల్లోని జిరాక్స్ కేంద్రాలను మూసేయ్యాలని సూచించారు. పరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం ఏర్పాట్లు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తేది 17.11.2024 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష ( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు), సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ –2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష ( పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని, తేది 18.11.2024 న ఉదయం 10. 00 గంటలనుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్–3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష (పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టిజిపిఎస్సి గ్రూప్ –3 పరీక్షలు సజవుగా,ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరు అని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో %×ణ% కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలి. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే వ్రాయాలి. సెల్ఫోన్, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ శివ కుమార్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చదువుకుని మంచి జీవితాన్ని పొందాలి

- గ్రంథాలయం చదువల నిలయం
- ప్రతి రోజూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి
- పేదవారీగా పుట్టినందుకు సంతోషించాలి
- పిల్లల దినోత్సవానికి ప్రత్యేక ఉంది
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





ములుగు జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): గ్రంథాలయం చదువల నిలయంఅని, ప్రతి రోజూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలనీ, జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా పిల్లల దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేకత ఉందని, ప్రతి ఒక్కరు చదువుకొని మంచి జీవితాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లైబ్రరీ కార్యాలయంలో 57వ జాతీయ గ్రంథాలయం దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు జరిగే వివిధ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు బానోతు రవిచంద్ర తో కలిసి జ్యోతి ప్రజలను చేసి వారోత్సవాలను ప్రారంభించారు. జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారి కుటుంబంలో పుట్టినందుకు పిల్లలు సంతోషించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలనీ సూచించారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయంలో దేశంలోని ప్రజలు కడుపేదరికంలో ఉంటూ తినడానికి తిండి దొరకక అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో జవహర్లాల్ నెహ్రూ పిల్లలు చదువుకోవడానికి వలు కార్యక్రమాలను ప్రారంభించడంతో ఈరోజు పిల్లల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు 22 సంవత్సరాల లోపు ఉన్నత చదువులు చదివి మంచి జీవితాన్ని ఎంచుకోవాలని, చిన్నతనంలో ఎవరికి ఏమి తెలియదని పుస్తక పటన ద్వారానే అన్ని విషయాలు తెలుసుకోగలుగుతారని సూచించారు. మంచి అవకాశాలను వృధా చేసుకోకుండా మంచి మనిషిగా మెదులుతూ పదిమందికి సహాయపడే కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు తమ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని అన్నారు. తాను సైతం ఒక చిన్న పల్లెటూరు గ్రామంలో జన్మించాలని తమ తల్లిదండ్రులు పూజ సామాగ్రి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న సమయంలో పాత పుస్తకాలను ముందు వేసుకుని పలు విషయాలు తెలుసుకొని నేడు ఈ స్థాయికి చేరుకున్నానని పిల్లలకు గుర్తు చేశారు. తమ తల్లిదండ్రులు సైతం పెద్దగా చదువుకోలేదని తాను చిన్నప్పటి నుండే ఇంగ్లీష్ మాట్లాడుకోవడం నేర్చుకున్నానని, మంచి చదువులు చదివితే ఏదైనా సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. తాను చదువుకుంటున్న సమయంలో విద్యా బోధన చేయడానికి ఇలాంటి అవకాశాలు లభించకపోయేదని, నేడు ఉన్నత చదువులు చదువుకోవడానికి అనేక అవకాశాలు మెరుగుపడ్డాయని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనం నూతన హంగులతో నిర్మించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అలివేలు, ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది, యువతి, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలలూ సమాజానికి అమూల్యమైన సంపద

**- వారంతా తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ శదివాకర ఐఏఎస్**



ములుగు జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష అధ్యక్షతన జాతీయ బాలల హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర ఐఏఎస్ మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలు ఈ సమాజానికి అమూల్యమైన సంపద అని, వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలనీ, అప్పుడే సమాజంలో బాలల పైన హింస తగ్గే అవకాశం ఉంది అని అన్నారు. బాల బాలికలు ఎలాంటి వివక్షకు గురికాకుండా చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ములుగు జిల్లా మారుమూల ప్రాంతమైనప్పటికీ ఇక్కడి పిల్లలు చక్కగా చదువుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. అనంతరం ఆర్జెడి ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ బాల బాలికలు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఎదగాలని, ఈ సమాజంలో ఉన్న మూఢ కట్టుబాట్లను చేరిపివేసి సమాజం లో ఉన్నతంగా అభివృద్ధి చెందాలని సూచించారు. బాలల తమ హక్కుల పైన అవగాహన కలిగి ఉంటే తద్వారా చట్టపరమైన సహకారాన్ని పొందడానికి వీలుంటుందని అన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పిల్లలంతా సమ్మక్క సారలమ్మ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ధైర్యంతో సమాజం లో ఎదగాలని అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ విభాగము జిల్లా మరియు చైల్డ్ హెల్ప్ లైన్ లో ఆధ్వర్యంలో జిల్లాలో అందిస్తున్న బాలల రక్షణ సేవలను గురించి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుండి జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులను విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ మాట,ఆట, పాటలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు. ఆ తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో రూపొందించిన బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ జి.మల్లీశ్వరి, ఈపీ. ప్రేమలత, ధనలక్ష్మి బాల సదనం సూపరింటెండెంట్ సుమతి, సూపర్వైజర్ రమాదేవి, డీసీపీయూ, సీహెచ్ఎల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ గ్రంథాలయ చైర్మన్



ములుగు, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): గురువారం మొహమ్మద్ గౌస్‌పల్లె గ్రామంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ హాజరై మహమ్మద్ గౌస్ పల్లి గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పు రవి తల్లి ఉప్పు ఎల్లమ్మ మరణించగా గ్రామానికి వచ్చి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సురావ్ యువరాజు, ఎంపిటిసి జన్నారపు శ్రీను, ఉపాధ్యక్షులు గాయం రమేష్ రెడ్డి,బొల్లం బిక్షపతి భైరవైన రాజు చింత నిప్పుల లింగయ్య, చింతనపుల రఘు గండికోట రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై కృష్ణ ప్రసాద్ కు ఘన సన్మానం




**- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్**

వాజేడు, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్'కి నూతనంగా వచ్చిన ఎస్సై కృష్ణ ప్రసాద్' ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్. ఈ కార్యక్రమంలో వాజేడు మండల తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు ముత్తబోయిన ప్రసాద్, బొల్లె రమేష్, కాళేశ్వరపు సంతోష్, గారె విక్రమ్, తోలెం సంతోష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పారా మెడికల్ కోర్సులలో అడ్మిషన్ల తేదీ పొడిగింపు

**ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. వెంకట్ లకావత్**

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం డి.యమ్.ఎస్.టి. మరియు డి.ఇ.సి.జి పారామెడికల్ కోర్సులకు గాను అడ్మిషన్ పొందడానికి దరఖాస్తులకు 11.11. 2024 నుండి 20.11.2024 వరకు పొడిగించడమైనదని, కావున దరఖాస్తులు ప్రభుత్వ వైద్య కళాశాల మహబూబాబాద్ యందు 20.11.2024 వరకు స్వీకరించబడునని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్స్ యొక్క జిరాక్స్ కాపీలు స్వీయ ధ్రువీకరణతో జతపర్చగలరని మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ నేడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. అప్లికేషన్ లో తప్పుడు సమాచారం, సంబంధిత సర్టిఫికెట్లు సమర్పించని యెడల అట్టి దరఖాస్తు తిరస్కరించబడుతుందని, దరఖాస్తు ఫారం మరియు సూచనలకై పూర్తి వివరాలకై www.tspmb.telangana.gov.in వెబ్సైట్ లో చూడగలరని ఆయన ఈ సందర్బంగా పేర్కొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయం జయశంకర్ భూపాలపల్లి నందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతీ చిత్రపటానికి, భారత ప్రథమ ప్రధానమంత్రి నెహ్రూ చిత్రపటానికి, గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధపడే యువతి యువకులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధనకు అవసరమై విజ్ఞానము గ్రంథాలయాలలో ఉంటుందని తెలిపారు. ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లి కావాల్సిన సమాచారాన్ని సేకరించి తమ లక్ష్యాన్ని చేరుకోవాల్సినదిగా ఆయన సూచించారు. భవిష్యత్తుకు బంగారు బాటను వేసుకోవలసినదిగా ఎమ్మెల్యే తెలిపారు. నూతనంగా నిర్మాణం అవుతున్నటువంటి గ్రంథాలయ భవన నిర్మాణమును 60 రోజులలో పూర్తి చేసి గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవం చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా నూతన గ్రంథాలయ భవనంలో కావలసినటువంటి ఫర్నిచర్, పుస్తకాలు, పుస్తకాలను అమర్చుటకు కావలసిన పుస్తక ర్యాకులు సమకూరుస్తానని తెలిపారు. మరొక అతిథి గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్చార్జి శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు తమ తరగతి పుస్తకాలనే కాకుండా జాతీయ నాయకుల పుస్తకాలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, కథల పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి శ్రీమతి శ్రీలత, జిల్లా పరీక్షల విభాగపు అసిస్టెంట్ కార్యదర్శి శనిగిరపు భద్రయ్య, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, గ్రంథాలయ సిబ్బంది చంద్రమౌళి, శారద, రవీందర్, రాకేష్, మంజుల, వివిధ పాఠశాల%శ్రీఖ% విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు కల్పన , సర్వోత్తమ్ రెడ్డి, చంద్రమౌళి తదితరులుపాల్గొన్నారు.

# కలెక్టరేట్లో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



హనుమకొండ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో హంటర్ రోడ్డు లోని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహిం చారు. వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ఉద్యోగుల కోసం మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఆసుపత్రి యాజమాన్యం వైద్య సేవలను అందించేందుకు ముందుకు రావడం పట్ల అభినందనలు తెలిపారు. వైద్య శిబిరాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా మధుమేహ బాధితుల సంఖ్య పెరుగుతూ ఉందని అన్నారు. మధుమేహానికి సంబంధించి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభించే మందులను మధుమేహ బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెడికవర్ ఆసుపత్రి మెడికల్ విభాగం సూపరింటెండెంట్ నవీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని కలెక్టరేట్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించిన వైద్యులు వైద్య శిబిరానికి వచ్చిన ఉద్యోగులను పరీక్షించి మందులను అందజేశారు. జనరల్ మెడిసిన్, బిపి, షుగర్, కార్డియాలజీ, ఆర్థో, నెఫ్రాలజీ వైద్య సేవల ప్రత్యేక వైద్యుల ఆధ్వర్యంలో ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గిరీష్ లోయ, డాక్టర్ పూర్ణచంద్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ రత్న కార్తిక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు పారదర్శకత పాటించాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోలులో కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు పారదర్శకత, బాధ్యత పాటించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మల్హర్ మండలం, కొండంపేట మరియు కాటారం మండలం, శంకరంపల్లి గ్రామాలల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లకు మరియు రైతులకు విక్రయాల్లో పాటించాల్సి జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. రైతులు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎదుర్కొనే సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. కొలతలు మరియు నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పంట ఉత్పత్తులు సురక్షితంగా విక్రయించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# టిజిపిఎస్ గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**హనుమకొండ జిల్లాలో 83 కేంద్రాల్లో పరీక్ష**

**అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి**

**అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్రంకు రావాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**



హనుమకొండ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): టీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ, పోలీస్, విద్య, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, తదితర శాఖల అధికారులతో గ్రూప్ -3 పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ తేది 17.11.2024 న ఉదయం 10.00 గంటల నుండి(పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష, సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ -2 హిస్టరీ, పాలిటి అండ్ సొసైటీ పరీక్ష ( పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందన్నారు. అదేవిధంగా తేదీ 18.11.2024 న ఉదయం 10. 00 గంటలనుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షలు సజావుగా,ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. హనుమకొండ జిల్లాలో 33,456 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్3 పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 83 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు (i) నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు (ii) పెన్సిల్ %డ% ఎరేజర్ (i) హాల్ టికెట్‌ను దానిపై అతికించిన ఫోటో (iv) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ID కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలన్నారు. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే రాయాలన్నారు. సెల్ఫోన్, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. పరీక్ష జరిగేటప్పుడు ఎలాంటి అంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్ష ఎంట్రెన్స్ గేట్, పరీక్ష కేంద్రాలు టేబుల్, చేర్స్ సానిటైజ్ చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలన్నారు, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఆర్టిసి. ఆర్.ఎం. ధరమ్ సింగ్, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిమాండ్**

**- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి. రవితేజ**




ఏటునాగారం, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఏటూరునాగారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆయా పాఠశాల సర్వే చేయడం జరిగింది. సర్వేలో అనేక మైన సమస్యలు వచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ మాట్లాడుతూ పాఠశాలల్లో సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో భాగంగా ఉపాధ్యాయులు ఉన్నచోట డ్యూటీ చేయక జీతాలు తీసుకోవడం అదేవిధంగా హైస్కూల్లో బ్రేక్ ఫాస్ట్ లేకపోవడం ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఒక కార్డు అయితే డ్యూటీలు ఒక కాడ చేయించడం హైస్కూల్లో బాత్రూం సౌకర్యాలు లేకపోవడం తరగతి గదిలో ఫ్యాన్ లేకపోవడం విద్యార్థులకు పుస్తకాలు మరియు యూనిఫామ్ ఇవ్వకపోవడం తగిన చర్యలు చేపట్టి డీఈఓ ని సస్పెండ్ చేయాలని జిల్లా అధికారులకు తెలియజేస్తున్నాం, లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధనుష్ మండల కార్యదర్శి స్వామి కమిటీ సభ్యులు సాయి మిథున్ సాంసంగ్ తరిథులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థి ఆత్మహత్యపై విచారణ జరగాలి

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఈసీ సభ్యులు సూర్యవంశి మాధవరావు**



భైంసా టౌన్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): బాసర ట్రిపుల్ ఐటీలో స్వాతిప్రియ ఆత్మహత్య ఘటన రోజురోజుకు మలుపు తిరుగుతుందని ట్రిపుల్ ఐటీ అధికారులపై కేసులు నమోదు చేసిన దృష్ట్యా వాస్తవాలను బహిర్గత పరచాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) స్టేట్ ఈసీ మెంబర్ సూర్యవంశి మాధవరావు పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత కారణాలతోనే సూసైడ్ చేసుకుందని ఇప్పటివరకు చెప్పిన అధికారులు యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఇద్దరు డీన్లు, కేర్ టేకర్ పై పోలీసులు కేసులు నమోదు చేసిన విషయంలో పలు అనుమానాలకు తావిస్తున్నదని, వాస్తవాలను బహిర్గతం చేయాలని ఆయన కోరారు. ఈ కేసులో ఇంకా లోతైన విచారణ జరిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వరుస ఘటనలతో గాడిదప్పుతున్న భావిభారత నిర్మాణ కర్మాగారమైన బాసర ట్రిపుల్ ఐటి విశ్వవిద్యాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని ఆయన అన్నారు. బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం సమాజాన్ని తీవ్రంగా కలచివేసే అంశమని అన్నారు. భారత భావి పౌరులు ఆత్మహత్యకు పాల్పడడం పై ప్రభుత్వం స్పందించాలన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో జరుగుతున్న పలు ఘటనలకు సమగ్ర విచారణకై ప్రభుత్వానికి రిపోర్టు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు యూనివర్సిటీని సందర్శించేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు.

# మార్చికల్లా కాజీపేట ఆర్వోబి పనులు పూర్తి

**- ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): అసంపూర్తిగా ఉన్న కాజీపేట రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి) నిర్మాణ పనులను మార్చికల్లా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం కాజీపేట ఆర్వోబి వద్ద నిర్మాణ పనులకు సంబంధించి వచ్చిన గడ్డర్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఇతర అధికారులతో కలిసి ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఆర్వోబి నిర్మాణానికి సంబంధించిన మ్యాపును ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించి వాటిని గురించిన వివరాలను ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్వోబి నిర్మాణానికి సంబంధించిన వివరాలను సంబంధిత గుత్తేదారుతో మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆగిపోయిన కాజీపేట ఆర్వోబి పనులకు జీవం పోశామని, మార్చి నాటికి నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామ న్నారు. ఇందుకు సంబంధించిన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దృష్టికి తీసుకువెళ్లి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నిర్మాణానికి సంబంధించిన సామగ్రి రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పది రోజుల్లోపు నిర్మాణ సామగ్రి మొత్తం రానుందన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి సమావేశాల్లోనూ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే నిర్మాణ పనులు ప్రారంభించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, తహసీల్దార్ బావ్ సింగ్, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు మున్సిపల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుటుంబ సర్వేపై సమీక్ష



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని,

సేకరించిన సమాచారం ఆన్లైన్ డాటా ఎంట్రీ నమోదు కోసం ఇప్పటికే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా సుమారు (973) మంది ఆపరేటర్లు సిద్ధంగా ఉన్నారని, కంప్యూటర్స్, ల్యాప్ టాప్స్, సమకూర్చుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం వివరాలు పక్కగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో దాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల సంబంధిత అధికారులు కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు,

ఈరోజు కొత్తగూడ మండలం కేంద్రంలో గిరిజన కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడం జరిగిందని అన్నారు,

తొర్రూరు మండల కేంద్రంలో బాలాజీ ఇండస్ట్రీస్ లో కాటన్ కొనుగోళ్ల ను జిల్లా మార్కెటింగ్ అధికారి సందర్శించడం జరిగిందని అన్నారు.

గ్రూప్ 3, పరీక్షల నిర్వహణ కోసం నియమించిన ప్రత్యేక అధికారులు ఈరోజు సంబంధిత కేంద్రాలలో వసతుల, ఏర్పాట్లు ను తనిఖీ చేయడం జరిగిందని, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిప్యూటీ సి ఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, డాటా ఎంట్రీ ఆపరేటర్స్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు పెరిగిన ధరలకు అనుగుణంగా మిల్స్ పెంచాలి

**- ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వంశి, రవితేజ**



వెంకటాపురం, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి జీవీవీ సత్యనారయణకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కొరస వంశి, జాగటి రవి తేజ లు మాట్లాడుతూ రాష్ట్రంలో మధ్యాహ్న భోజనానికి మెస్ చార్జీలు పెంచినట్లుగా ప్రభుత్వ పాఠశాలలో పెరిగిన ధరలకు అనుగుణంగా మిడ్డే మిల్స్ పెంచాలని అదేవిధంగా మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు రెగ్యులర్గా వస్తున్నారో లేదో అని విచారణ జరిపించాలని దానితోపాటు మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, బాత్రూంలు, ఫ్యాన్లు, ఫర్నిచర్, సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) ఆధ్వర్యంలో నవంబర్ 17, 18 తేదీలలో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ పరిధిలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు రీజినల్ కోఆర్డినేటర్ చంద్ర మౌళి ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, అబ్జర్లుకు పిపిటి ద్వారా శిక్షణ నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శారద మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్షను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించుటకు అందరూ కోఆర్డినేషన్ తో పని చేయాలని, పరీక్ష నిర్వహణ కు సంబంధిత శాఖ అధికారులకు టీపీఎస్సీ నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించడమైనది. ప్రతి పరీక్ష కేంద్రంలో నిరంతరం కరెంట్, నీటి వసతి, అదెలా చూడాలని, విద్యార్థులు సెల్ ఫోన్లు, బ్యాగులు పెట్టుకోవడానికి ఒక ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. నవంబర్ 17 ,18 తేదీలలో పరీక్షను ఉదయం 10:00 నుండి మధ్యహ్నం 12:30 వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుండి 5. 30 వరకు పరీక్ష నిర్వహించబడుతుందని మధ్యాహ్నం నిర్వహించే పరీక్ష సాయంత్రం 5:30 వరకు ఉంటుందని, అందుకు ప్రతి పరీక్ష కేంద్రాలలో లైటింగ్ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కావలసిన ఏర్పాట్లను చీఫ్ సూపర్డెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు, పరీక్ష రాసే అభ్యర్థులు ఒక రోజు ముందుగా పరీక్ష కేంద్రాన్నిచూసుకోవాలని. ప్రతి అభ్యర్థి 8 గంటలకల్లా పరీక్ష కేంద్రం చేరుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని, ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేకించి బస్సులు ఆయా రూట్లలో ప్రత్యేకించి పరీక్ష రాసే అభ్యర్థుల కోసం ఆర్టీసీ బస్సులను సెంటర్ కు చేరే విధంగా చూడాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మండలాలలో గ్రూప్ 3 పరీక్ష రాసే అభ్యర్థులకు తెలియజేసే విధంగా ఆయా మండల తాసిల్దార్లు గ్రామ పంచాయతీ లెవల్లో టామ్ టామ్ నిర్వహించి గ్రూప్–డి పరీక్ష రాసే అభ్యర్థులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా బస్సులను ఉపయోగించి సమయానికంటే ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సిందిగా అభ్యర్థులకు సూచించారు. జిల్లా నుండి గ్రూప్ 3 పరీక్ష రాసేందుకు 10919 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని, అందుకుగాను 28 సెంటర్లలో ఏర్పాట్లు చేయడం జరిగిందని,28 మంది చీఫ్ సూపర్డెంట్లు, 32 మంది పరిశీలకులు, 82 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు , ఐదుగురు రూట్ ఆఫీసర్లు, 28 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులను నియమించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్పిఎస్ రీజినల్ కోఆర్డినేటర్ బత్తిని చంద్రమౌళి మాట్లాడుతూ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్ల పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్ ఇంచార్జ్ విజయలక్ష్మి, డిసిపి ( అడ్మిన్) రవి, ఏసిపి వరంగల్ నందిరామ్ నాయక్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీకాంత్, సూపరి ంటెండెంట్ కే విశ్వ ప్రసాద్, సంబంధిత శాఖ అధికారుల పాల్గొన్నారు.

# సర్వే నిర్వహణ పక్కాగా జరగాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): సమగ్ర కుటుంబ సర్వేలో ఏ ఒక్క ఇంటిని మినాయించకుండా పక్కాగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నిర్వాహకులకు ఆదేశించారు. గురువారం నర్సంపేట మునిసిపల్ పరిధిలోని 8వ వార్డులో, ఖానాపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వే ను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గణకులు కుటుంబ వివరాలు నమోదు చేస్తుండగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్వేలో ప్రతి ఎన్యూమరేటర్ సగటున 15 ఇండ్ల వివరాలు నమోదు చేయాలని అన్నారు. సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. సర్వే నమోదు వివరాలను క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్ లను ఆదేశించారు. నర్సంపేట మహాత్మా గాంధీ జ్యోతిభా పూలే గురుకుల పాఠశాల, ఎస్సి బాలుర వసతి.గృహాన్ని సందర్శించిన కలెక్టర్, నర్సంపేట పర్యటన లో భాగంగా మండలం లోని మహాత్మా గాంధీ జ్యోతిభా పూలే గురుకుల పాఠశాల, ఎస్సి బాలుర వసతిగృహాన్ని కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న భోజనం, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జ్యోతిభా పూలే గురుకుల పాఠశాల ఏర్పాటు చేసిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల కోసం లక్ష్యాన్ని నిర్దేశించుకొని విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. లక్ష్యంలేని విద్యాభ్యాసం నిష్ప్రయోజనమని స్పష్టం చేశారు. ఆశయ సాధనకోసం ఉ న్నతమైన లక్ష్యాలతో ప్రగతిపథంలో పయనించాలని విద్యార్థులకు పిలుపు ఇచ్చారు. వివిధ ప్రశ్నలు సంధిస్తూ విద్యార్థుల నుండి సమాధానం రాబడుతూ డా? సత్య శారదా చేసిన ప్రసంగం అందరినీ అలరించింది. జిల్లా స్థాయి షార్ట్ ఫుట్ లో సిల్వర్ పతకాన్ని సాధించిన రక్షిత విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు.

**నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్**

నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీలో ఔషధాలను పరిశీలించారు. ఔషధాలు ఏమైనా కొరత ఉన్నాయాఅని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్లు సమయపాలన కచ్చితంగా పాటించాలని, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్య కళాశాల వైద్య విద్యార్థుల హాస్టల్ గదులను కలెక్టర్ పరిశీలించి బోధన గురించి ఆరా తీశారు. ఆన్లైన్ తరగతులు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ కలెక్టర్కు తెలుపగా, ఆఫ్లైన్ తరగతులు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీఓ ఉమారాణి, ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్,మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, మునిసిపల్ కమిషనర్ జోనా, తహాశీల్దార్లు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



పెబ్బేరు, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీకృష్ణవేణి పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాలను బోధించారు. పలువురు దేశ, జాతీయ నాయకుల వేషధారణతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులంతా భావితరాలకు వారి తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫారుక్, రామకృష్ణ, హరీష్, పిఈటి అనిల్, తిరుమలేష్, పద్మ, శశికళ, సల్మా, ప్రవళిక, తేజ, జ్యోతి, మానస, మహాలక్ష్మి, అంకిని, కల్పన మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ వైఖరిని ఖండించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా



నర్వ, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గం లోని లగచర్ల గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఫార్మా కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణ విషయంలో జరిగిన ఘర్షణలో భాగంగా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ తన నియోజకవర్గంలోని బాధితులను పరామర్శించడానికి వెళ్తుంటే దారిలోనే అడ్డగించడమేమిటిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గురువారం రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. పార్లమెంటు సభ్యురాలిని ఇంతగా ఇబ్బంది పెడుతుంటే ఇక సామాన్య ప్రజానీకం పరిస్థితి ఏమిటని దుయపడ్డారు ఇచ్చిన గ్యారెంటీలను హామీలను పక్కనపెట్టి రోజుకో వింత పోకడపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే దిమ్మతిరిగే గుణపాఠం చెప్పడానికి తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని బంగ్లా హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో బలరాం రెడ్డి,ప్రసన్న,రాజశేఖర్ రెడ్డి, కర్నే స్వామి,శ్రీనివాస్ రెడ్డి,రామ్ మాధవ్,విజయరామ్,కనకరాజు, జయానాంద్ రెడ్డి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం

### పంటను అమ్ముకునేందుకు అన్నదాతల అవస్థలు
### చినుకు పడినా చేసిన కష్టం వృథా అవుతుంది
### వెంటనే కొనుగోలు చేయాలని రైతుల ఆవేదన



పెబ్బేరు, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలో ఆయా గ్రామాల్లో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు అన్నదాతలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.గత పది రోజుల క్రితం వడ్లను రాశిగా పోసి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారు. వారం రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్, మార్కెట్ చైర్మన్, అధికారులు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం రోజులు గడుస్తున్న అప్పుడు నాయకులు, అధికారులు వచ్చి కొబ్బరికాయ కొట్టి వెళ్లిపోయారు. కానీ ఇప్పటి వరకు కిలో వడ్లు కూడా కొనలేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే చాలా మంది కర్షకులు వడ్లను రాశిగా పోసి ఆరబెడుతున్నారు. వర్షం వస్తే చేతికి వచ్చిన పంట అమ్ముకునేందుకు కూడా రాదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తిష్టవేసిన దళారులు**

ధాన్యం కొనుగోలు కేంద్రం ఆలస్యం కావడంతో ఇదే అదునుగా భావించిన కొందరు దళారులు క్వింటాలుకు రూ.2,150 నుంచి రూ.2,100 వరకు కొనుగోలు చేస్తున్నారు. కేంద్రం వద్దకే లారీలను తీసుకొచ్చి వెంటనే కంటా చేసి తీసుకెళ్తున్నారు. రైతులు కూడా ఏమీ చేయలేక తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ దళారులకు అమ్ముకుంటున్నారు.

**వారం రోజులుగా ఇబ్బంది**

పంట కోసి పది రోజుల పైనే దాటింది.ధాన్యం ఆర బెట్టి వారం రోజులు అవుతుంది. రాత్రి, పగలు మబ్బులు రావడంతో భయం అవుతుంది. ఏ సమయంలో చిన్నపాటి చినుకు పడినా చేసిన కష్టం వృథా అవుతుంది. వెంటనే కొనుగోలు కేంద్రంను ప్రారంభంచేయాలి రైతులు కోరుతున్నారు

# పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ వి.పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలం చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఈ బాలల దినోత్సవం పిల్లలను ఉత్సాహపరచడానికి, వారిని గౌరవించటానికి అంకితం చేసిన రోజు. పిల్లలను ఎంతో ప్రేమించే పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జ్ఞాపకార్థం ఈ బాలల దినోత్సవం మనమందరం వైభవంగా నిర్వహించుకుంటున్నాం అన్నారు. ఈ ప్రత్యేకమైన రోజున ప్రతి పిల్లలకు ప్రేమ, గౌరవం, వారు భవిష్యత్తులో ఎదగడానికి అవకాశాలు ఇవ్వాలని, వారి కలలను నిజం చేసేందుకు పెద్దలుగా మన వంతు సాయాన్ని చేయాలని,బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, సమాజంలో పిల్లల ప్రాముఖ్యతను చెప్పే సందర్భమని, ఈ దేశ భవిష్యత్తు పిల్లలు మీదే ఆధారపడివుందని ఆయన అన్నారు. పిల్లలు వేరే వారితో పోల్చుకోకూడదని, ప్రతి పిల్లల్లో ఏదో ఒక నైపుణ్యం ఉంటుందని, వాటిని గుర్తించి ఆయా రంగాలలో అభివృద్ధి చెందటానికి తగిన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పిల్లల్లో సృజనాత్మకతను తల్లిదండ్రులు వెలికి తీయాలని అన్నారు. మన జిల్లాలో ఎంతో నైపుణ్యం కలిగిన పిల్లలు ఉన్నారని, ఈమధ్య ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిర్వహించిన ఆటల పోటీల్లో ఐటీడీఏ వారు ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకున్నారని, వారిని చూసినప్పుడు నాలో ఎంతో ప్రోత్సాహం కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన బాల్యంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల గురించిన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు. పిల్లలు స్వతంత్రంగా జీవించే విధంగా మనం అందరం చర్యలు చేపట్టాలని తెలిపారు. పెద్ద పెద్ద కోచింగ్ సెంటర్లలో చదివితేనే విజయం సాధిస్తాం అనేది అపోహ మాత్రమే అని దానికి ఉదాహరణ నేను అని కలెక్టర్ తెలిపారు. మనకు వున్నా సౌకర్యాలను అందిపుచ్చుకొని విజయాలను సాధించాలన్నారు. ప్రస్తుతం గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయని, నెహ్రూ తన కూతురికి రాసిన లేఖలను చదవడం ద్వారా వారికి దేశం మీద ఉన్నటువంటి అభిమానం మరియు తనకున్న దేశభక్తి మనకు తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఒకప్పుడు వచ్చినటువంటి చందమామ కథలు, చంపక్ కథలు వంటి పుస్తకాలు ఇప్పుడు మనకు ఎక్కడ దొరకటం లేదని, కాబట్టి విద్యార్థినీ, విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లి మంచి పుస్తకాలను చదవటం ద్వారా మంచి జ్ఞానాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఐటీడీఏ మనోవికాస్ పాఠశాల అంగవైకల్యం కలిగిన విద్యార్థినిలు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం జిల్లాలో వివిధ రంగాలలో ప్రావీణ్యం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస పత్రాలు, పుస్తకాలు మరియు బహుమతులు అందించారు. బీఎస్సీ నర్సింగ్ చేయడానికి గాను తోటకూర రమేష్ (ఎన్నారై ) 1,00,000 చేసిన ఆర్థిక సహాయం చెక్కును కలెక్టర్ ద్వారా కుసుమ కుమారి విద్యార్థినికి అందించారు. అనంతరం ది ఇన్నర్ వరల్డ్ ఆఫ్ చిల్డ్రన్ అనే పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనినా, సి డబ్ల్యూ సి చైర్మన్ భారత రాణి, సి డబ్ల్యూ సి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, అంబేద్కర్, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పిల్లలుమరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం రవాణాలో జాప్యం చేయెద్దు : జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): కొనుగోలు చేసిన ధాన్యం రవాణాలో జాప్యం చేయెద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ట్రాన్స్ పోర్టర్లును ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, సహకార, పౌర సరఫరాలు, డిఆర్డీఏ, మార్కెటింగ్, రవాణ, ట్రాన్స్ పోర్టర్లు తదితరులతో ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. కేంద్ర పరిధిలో కోతలు ఎప్పుడు పూర్తవుతాయని? రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని ఎపుడు తీసుకువస్తారు? ఆ ప్రాంతంలో ఏ రకం ధాన్యం పండించారు అంచనాలతో కొనుగోలుతో సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. చెత్త, తాలు లేకుండా శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు ట్యాగ్ చేసిన మిల్లుకు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ధాన్యాన్ని. విక్రయించిన 48 గంటల్లో బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ కావాలని అందుకు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. మిల్లుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలని తెలిపారు. రానున్న రెండు వారాల్లో పెద్ద మొత్తంలో ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని, తక్షణమే ట్రక్ షీట్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, రవాణా అధికారి సంధాని, మిల్లర్ సంఘాల ప్రతినిధులు, ట్రాన్స్ పోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): నర్సింగ్ విద్యార్థుల వసతి సదుపాయాల ఏర్పాటుకు అనుకూలమైన భవనం పరిశీలించుటకు శ్రీ రామచంద్ర బాలికల పాఠశాల బిల్డింగు ను జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సందర్శించడం జరిగినది. ఇప్పుడున్న నర్సింగ్ కళాశాల భవనంలో విద్యార్థుల కు వసతి కల్పించుటకు సరిపోకపోవడంతో, విద్యార్థులకు సరిపడా వసతి కల్పించుటకు అనుకూలమైన భవనం ను అన్వేషించాలని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా భాగంగా నర్సింగ్ విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారందరూ తల్లిదండ్రుల ఆశయాల మేరకు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తెలియజేశారు. ఏమైనా వారికి సంబంధించిన పుస్తకాలు కావాలంటే నేను ఏర్పాటు చేస్తానని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) విద్యా చందన, జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ మరియు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొగారాల విరస్వామికి నివాళ్లర్పించిన రాపోలు నవీన్ కుమార్



నేరేడుచర్ల, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారుడు, మలిదశ ఉద్యమ నేత మొగారాల విరస్వామి మృతికి సంతాపంగా హుజుర్నగర్ నియోజకవర్గం బి అర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ నివాళులు అర్పించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచిన విరస్వామి తెలంగాణ మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా ఇక్కడ ప్రజలను ఉద్యమం వైపు మళ్లించడంలో కీలకపాత్ర పోషించాడుఅని అదేవిదంగా నాయి బ్రాహ్మణ సంఘ నాయకుడిగా నేరేడుచర్ల మండలం లో ఎనలేని సేవలు అందించారు అని పేర్కొన్నారు సంతాపం తెలిపిన వారిలో ఉద్యమ కారులు ఇంజమూరి రాజేష్, హుస్సేన్, శంకర్, తకెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# నేటి బాలలే రేపటి పౌరులు

### ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): గురువారం, జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద గల బాల సదనంలో మహిళా, పిల్లలు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారిణి డి.ఫ్లోరెన్స్ అధ్యక్షతన జాతీయ బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని, భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చాచా నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టం, అందుచేత ఆయన పుట్టినరోజును జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని పేర్కొన్నారు. పిల్లలందరూ చదువుకుంటేనే ఇంట్లో, సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. అందులోనూ ఆడపిల్లలు ఖచ్చితంగా చదువుకోవాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారి అభ్యున్నతికి పాటుపడాలని, బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే కాదు అందరమూ కూడా బాలల హక్కులు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం సదనం బాలికలతో కలిసి కేక్ కట్ చేశారు. అలాగే గేమ్స్, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, సింగింగ్ కాంపిటీషన్స్ లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. అదే విధంగా బాలబాలికల అభివృద్ధిలో తమ వంతు సహాయం అందించుటకు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు ఎకనామిక్ రీహాబిలిటేషన్ పథకం (ఆర్థిక ప్రోత్సాహం) కింద దివ్యాంగ లబ్ధిదారులకు (మండలానికి ఒకటి చొప్పున, మున్సిపాలిటీ





ఒకటిగా) మొత్తం 13 మందికి రూ. 50,000 చెక్కులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డి.ఫ్లోరెన్స్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి ఎల్.రవికాంత్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ఉప్పలయ్య, మెంబర్ శ్రీలత, కవిత, బాలసదనం సూపరెంటెంట్ వెరోనికా, ఐసీపీఎస్ సిబ్బంది, PO-IC స్వప్న రాణి, చిల్డ్రన్ హెూమ్ బాలసదనం సిబ్బంది స్రవంతి, కృష్ణవేణి, బాలసదనం పిల్లలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల జోలికొస్తే ఉరుకొం

### - టిఈ జేఏసీ చైర్మన్ బూరుగు రవి

### - వికారాబాద్ కలెక్టర్ పై దాడిని ఖండిస్తున్నాం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): వికారాబాద్ జిల్లా లగచర్లలో ఔషధ పరిశ్రమ భూ నిర్వసితుల ప్రజాభి ప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ కలెక్టర్, ఇతర ఉద్యోగుల మీద కొంతమంది రైతుల పేరు మీద జరిగిన దాడిని టిఈ జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్నామని, దోషులను కఠినంగా శిక్షించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిఈ జేఏసీ చైర్మన్ బూరుగు రవి అన్నారు. దీనికి జయశంకర్ గురువారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఉద్యోగులందరూ టిఈ జేఏసీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని బూరుగు రవి అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పట్టికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఒకటి తప్పక ఉంటుందని అంతే గాని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని జిల్లా టీజీవో సహ అధ్యక్షులు సంజీవ రావు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఏ ఉద్యోగి పై దాడి జరిగిన అన్ని వర్గాల ఉద్యోగులు సంఘటితంగా కండిస్తామని రెవిన్యూ సంఘం జిల్లా అధ్యక్షులు మార్క రాం మోహన్ అన్నారు. భౌతిక దాడులతో విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగుల స్వేచ్ఛను హరిస్తే ఊరుకునేదే లేదని జిల్లా డీటీఎఫ్ బాధ్యులు గోవర్ధన్ గారు మరియు యూటిఎఫ్ బాధ్యులు అన్నారు.

## శ్రీవాణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





ఆత్మకూర్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని శ్రీవాణి హై స్కూల్లో గురువారం రోజు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవంబర్ 14న జరుపుకునే బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు చక్కటి ఉపన్యాసాలు మరియు అందరినీ ఆకర్షించే విధంగా మంచి నైతిక విలువలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల 160 మంది విద్యార్థుల గాను 64 చక్కటి ప్రదర్శనలు నిర్వహించారు. మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్య బృందం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కు పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్,లతా, అభిలాష మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి విజయాలను సాధించాలని నేటి బాలలే రేపటి పౌరులని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23, 24న ప్రత్యేక ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): గురువారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రత్యేక సారాంశ పునశ్చరణ (%ూూ=%) 2025కి సంబంధించిన కీలక నవీకరణలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024 ఫిబ్రవరిలో 7,48,570 మంది ఓటర్లతో పోలిస్తే ప్రస్తుతం జిల్లాలో 7,57,982 ఓటర్లు ఉన్నారని, ఇటీవల 9, 10వ తేదీల్లో నిర్వహించిన ఓటరు నమోదు క్యాంపెయిన్ లో జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు 505 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈ నెల 23, 24వ తేదీల్లోనూ ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, సవరణలు చేసుకోవచ్చని, బీఎల్ఓలు ఆయా పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, జిల్లా ప్రజలందరూ ఈ క్యాంపెయిన్ ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు టీచర్స్ ఎంఎల్సి నియోజకవర్గంలో 1,067 దరఖాస్తులు అందగా, వాటిలో 819 దరఖాస్తులను ఆమోదించామన్నారు. ఈ నెల 23న ముసాయిదా జాబితాను విడుదల చేసి, వచ్చే నెల డిసెంబరు 12వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. SSR 2025 కోసం సమగ్రమైన, ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించడంలో సహకరించాలని వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి. భాస్కర్, సీపీఎం పార్టీ ప్రతినిధి జోగు ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి రావెల రవి, టీడీపీ పార్టీ ప్రతినిధి అజయ్ కుమార్, భాజపా పార్టీ ప్రతినిధి ఏ. విజయ్ భాస్కర్, బీఎస్పీ ప్రతినిధి ఎం. చంద్రశేఖర్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో పర్యటించిన చైర్మన్



వనపర్తి జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రతి నిత్యం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ పర్యటించి వివిధ గ్రామాల నుంచి మార్కెట్ యార్డుకు ధాన్యం తరలించిన రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు, ఆర్గాలం కష్టపడి పండించిన పంటకు రైతులకు గిట్టుబాటు ధరతో పాటు ఏ సమస్య వచ్చినా ముందుండి వెంటనే పరిష్కరించడంలో ఆయన నిమగ్నమయ్యారు. మార్కెట్ యార్డులో రాత్రి వేళలో విద్యుత్తు దీపాలు, త్రాగునీటి సమస్యతో పాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తున్నామని గతంలో మార్కెట్ యార్డులో గుంతల గుంతలు పడి వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ సమస్యను కూడా పరిష్కరిస్తూ రైతు ప్రభుత్వంగా ఈ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రాజ్యమే రామరాజ్యంగా పనిచేస్తుందని అన్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి గ్రామంలో మండల కేంద్రాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయా గ్రామాల రైతులు సంబంధిత దగ్గరలో ఉన్న ఐకెపి సెంటర్లు, పిఎసిఎస్ సొసైటీల కేంద్రాలు, మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పండించిన పంటను అక్కడే అమ్ముకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని దూర ప్రాంతాలకు ధాన్యాన్ని తరలించి ఇబ్బందులకు గురికాకుండా రైతులు ఈ విషయం గమనించి దగ్గరలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు, కొంతమంది రైతులను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అలాంటి మాటలు నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు, వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించడమే కాక మార్కెట్ యార్డ్ లోని ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ పరిష్కరించడమే తమ ఏకైక లక్ష్యమని ఆయన సందర్భంగా అన్నారు.

## నేటి బాలలే రేపటి మేధావులు

### ప్రశ్నించే తత్వం పెంపొంచే విద్యను అందించాలి

### కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి



దేవరకద్ర, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): నేటి బాలలే రేపటి మేధావులు అవుతారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం భాగంగా మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి మరియు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ శాఖ గ్రంథాలయంలో గురువారం బాల బాలికలతో కలిసి బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతికి నిజమైన సంపద బాలలే కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాలను కోరారు. బావి భారత పౌరులను విద్యావంతులుగా ప్రయోజకులుగా ఉపాధ్యాయులు తీర్చేదిద్దాలని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో పిల్లలపై ఒత్తిడి, వేధింపులు, దౌర్జన్యాలు, నిర్లక్ష్యం, అక్రమ రవాణా, వెట్టి చాకిరి లాంటివి ఆందోళన కలిగిస్తున్నాయని వాటిని కఠినంగా అరికట్టాలని కోరారు. బడుగు బలహీనవర్గాల బాలలకు అందరికీ ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరిచి పిల్లలను పేదరికం నుండి విముక్తి చేసి పౌష్టికాహారం లోపాన్ని అధిగమించడానికి మంచి నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని తెలిపారు. పిల్లలకు ప్రశ్నించే తత్వం పెంపొంచే విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అటెండర్ తాజుద్దీన్, సంధ వెంకటేష్, కృష్ణంరాజు, టీచర్ రేవతి, ఎండి హైమద్, బాలరాజ్, అఖిమ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సమగ్ర ఇంటింటి సర్వే పరిశీలిస్తున్న తహసిల్దార్



పెద్దమందడి, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గత నాలుగు రోజుల నుండి పెద్దమందడి మండలంలోని నిర్వహిస్తుండడంతో గురువారం పెద్దమందడి మండల కేంద్రంలోని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను తాసిల్దార్ సరస్వతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులు నమోదు చేసుకోవాలని అన్నారు. అధికారులు అడిగిన అధికారులు అడిగిన పూర్తి సమాచారం ఇవ్వాలని వారు అన్నారు అధికారులకు సహకరించాలన్నారు వలసలు వెళ్లిన వారు కూడా గ్రామంలోనికి వచ్చి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోని పెద్దమందడి గ్రామపంచాయతీ కార్యదర్శి దిలీప్ రెడ్డి మరియు సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

### బాలల బంగారు భవిష్యత్‌కు బాటలు

### ఘనంగా బాలల దినోత్సవం

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్




దేవరకద్ర, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): నేటి బాలలే రేపటి పౌరులని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బాలల బంగారు భవిష్యత్‌కు ప్రభుత్వం బాటలు వేస్తుందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. ఈ మేరకు వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో బాలుర గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లేపాగు ప్రశాంత్, ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే ఆశయాలను సాధించుకోగలుగుతారని అన్నారు. నా విద్యాభ్యాసం సైతం గవర్నమెంట్ స్కూల్ లోనే కొనసాగిందని, నా చిన్నతనంలో దీపం వెలుగుల్లో చదివాన్నని తెలిపారు. ప్రస్తుతం చదవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సూచించారు. పిల్లలంటే అమితంగా ఇష్టపడే దేశ తొలి ప్రధాని చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సం చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. చిన్నతనం నుంచే పిల్లలు గొప్ప లక్ష్యాలను పెట్టుకుని,దేశాన్ని తల్లిదండ్రులను ప్రేమిస్తూ బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని సూచించారు. చిన్నారులతో ముచ్చటించి సరదాగా గడిపారు. ప్రతి ఒక్కరికీ బాల్యం తీపిగుర్తులను ఇస్తుందని,బాలల దినోత్సవం మరింత ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసన్న కుమారి, ప్రిన్సిపాల్ పరమేశ్వర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టెనో/ టైపిస్ట్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలి

జనగామ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): జిల్లా కోర్టులో స్టెనో టైపిస్ట్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ పేర్కొంది. జిల్లా కోర్టులో జనరల్ కేటగిరీలో స్టెనోకం టైపిస్టు పోస్టు ఒకటి ఉన్నట్లు తెలిపారు. ఈ పోస్టుకు అర్హతలుగా డిగ్రీ ఆర్ట్స్ లేక సైన్స్ లేక కామర్స్ లేక లా చేసి ఉండాలన్నారు. 2024 సెప్టెంబరు ఒకటవ తేదీ నాటికి 34 సంవత్సరంలలోపు వయసు కలిగి ఉండాలని, అదేవిధంగా సాంకేతిక విద్యార్థులుగా షార్ట్ హ్యాండ్ లో, టైపు రైటింగ్ లో ను, దాంతో పాటుగా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఇతర వివరాలకు జిల్లా కోర్టు వెబ్సైట్ను పరిశీలించాలని, దరఖాస్తులు అందించేందుకు ఈనెల 20వ తేదీ ఆఖరి గడువుగా పేర్కొంటూ దరఖాస్తులు త్వరితగతిన పోస్ట్ ద్వారా గాని కొరియర్ ద్వారా గాని చైర్మన్, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు, జనగామ. చిరునామాతో అందించాలన్నారు.

# పిల్లలు బాగా చదువుకొని మంచి స్థాయికి చేరుకోవాలి

## భావి భారత నిర్మాతలు విద్యార్థులే: ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



పెబ్బేరు, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): విద్యార్థుల సర్వతోముఖాబివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలందరూ ప్రోత్సహించాలని, అప్పుడే పిల్లలు అన్ని రంగాల్లో ముందడుగులు వేస్తారని మన దేశ భావి భారత నిర్మాతలు విద్యార్థులే అని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సైన్స్ ల్యాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని పిల్లలు బాగా చదువుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ చిల్డ్రన్స్ హెూమ్ మీకు భద్రతగా, సురక్షితంగా ఉంటుందని అన్నారు.మీరు ఎప్పుడూ ధైర్యంగా ఉండాలి,మీ అభివృద్ధికి మేము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని అన్నారు. పిల్లలు సంతోషంగా ఉండి, బాగా చదివి, జీవితంలో విజయవంతులు అవ్వాలని అన్నారు.పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎం శంకర్ గౌడ్, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ జయమ్మ,రైతు సంఘం నాయకులు స్వరాజ్యం బాబు రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీపై విద్యార్థులకు ఎంవిఐ వాసుదేవారావు అవగాహన




పెబ్బేరు, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): రోడ్డు భద్రతపై అవగాహన ఉంటే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎంవిఐ (మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్) వాసుదేవరావు అన్నారు. పెబ్బేరు పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా గురువారం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఎంవిఐ విద్యార్థులకు ఆర్టీవో వాసుదేవరావు ట్రాఫిక్ రూల్స్,రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. రహదారి భద్రత నియమాలు పాటించాలని, జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలని తెలిపారు. సైకిల్‌పై ప్రయాణించే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుంటే ప్రమాద బీమా లభించదని తెలిపారు. ఆటోలో ప్రయాణించే విద్యార్థులు పరిమితికి మించి ఎక్కరాదని, బైక్‌పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్, కారులో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ,వైస్ చైర్మన్ కర్రేస్వామి,పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, పిటి కమలాకర్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సహకార వారోత్సవాలు

## – సహకార సంఘ జాతీయ పతా ఆవిష్కరణ చేసిన చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి.



నేరేడుచర్ల, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల సహకార సంఘం ఆఫీసులో సహకార వారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు సహకార సంఘ జాతీయ పతావిస్తానని చేసిన చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి. సహకార సంఘాలు బలోపేతంచేయడానికి సహకారం చొరవ చూపిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు తాళ్ల చిన్న రామకృష్ణారెడ్డి తాళ్ళ సురేష్ రెడ్డి దేవులపల్లి శంకరా చారి కట్ట సత్యనారాయణ రెడ్డి నూకల వెంకట్ రెడ్డి పోరెడ్డి పద్మ రాంరెడ్డి వేముల జయమ్మ ఫ్రాన్సిస్ సీఈవో శ్రీనివాస్ రామచంద్రారెడ్డి రైతులు తాటికొండ సత్యనారాయణ రెడ్డి ప్రతాప్ రెడ్డి రామ్ రెడ్డి సహకార సంఘం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

# పోరుబాటలో గులాబీ నేతలు

కరీంనగర్: ఉద్యమాల ఖిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరుబాట పట్టింది. ఎక్కడికక్కడ కాంగ్రెస్ సర్కార్ తీరును ఎండగట్టే పనిలో నిమగ్నమయ్యింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో స్థానిక సమస్యలపై సమరశంఖం పూరించారు. దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని హుజురాబాద్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దళితులతో కలిసి రెండు రోజుల క్రితం ఆందోళనకు దిగారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులకు బిఆర్ఎస్ తో పాటు దళితులకు మద్య జరిగిన తోపులాటలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గాయాలపాలయ్యారు. ఈనెల 20 లోగా దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయకుంటే రణరంగమే సృష్టిస్తామని హెచ్చరించారు.రైతు సమస్యలపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మహా పాదయాత్ర చేపట్టారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల నుంచి జగిత్యాల వరకు పాదయాత్ర నిర్వహించారుపాదయాత్రలో ఎమ్మెల్యే సంజయ్ తో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. సంజయ్ కి సంఘీభావంగా పాదయాత్రలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ పాల్గొని ప్రభుత్వ తీరును నిరసిస్తూ రైతు సమస్యలపై ఏకరువు పెడుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని, ఎకరాకు 15 వేల చొప్పున రైతు బంధు ఇవ్వాలని, రైతుల పండించిన అన్ని పంటలకు బోనస్ 500 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అసమర్థత వల్ల సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించక పోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం అమ్ముకుని ఒక జగిత్యాల జిల్లాలోనే వంద కోట్ల వరకు నష్టపోయారని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా రైతు సమస్యలపై దృష్టి పెట్టి అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలవాలని డిమాండ్ చేశారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చి వేసిన ఇళ్ళకు, దుకాణాలకు పరిహారం ఇవ్వాలని రామగుండంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని... గోదావరిఖని, ఎన్టీపీసీ లో రోడ్డు వెడల్పులో ఇళ్ళు, దుకాణాలు కోల్పోయిన వారికి తగిన పరిహారం చెల్లించి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం చూపాలని డిమాండ్ చేశారు. లేనిచో దశల వారీగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పాదయాత్ర, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దళిత బంధు ఆందోళన, రామగుండంలో నిరసన కేవలం ట్రైలర్ మాత్రమేనని ముమ్ముందు 75 ఓఓ సినిమా సీఎం రేవంత్ రెడ్డికి చూపిస్తామని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను తరాజులో పెట్టి కొన్నట్లు కాదు.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలని నెరవేర్చే వరకు వదిలిపెట్టమని హెచ్చరించారు.

# బైకు దొంగ అరెస్టు

జంగారెడ్డిగూడెం: జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలనే నెపంతో ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న ఒక వ్యక్తిని జంగారెడ్డిగూడెం పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సుమారు పది లక్షల రూపాయలు విలువ గల 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని సర్కిల్ పోలీస్ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను డీఎస్పీ యు.రవిచంద్ర వెల్లడించారు. గోపాలపురం మండలం కరిచర్లగూడెం గ్రామానికి చెందిన పల్లంటి శ్రీనివాస్ అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి గత కొంతకాలంగా ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్నాడు. అంతేకాకుండా చోరీ చేసిన వాహనాలను రహస్య ప్రదేశంలో భద్రపరుస్తున్నాడు. ఇతను పట్టణంలో అనుమానాస్పదంగా సంచరించడంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. ఈ విచారణలో ఇతను ఒక పాత నేరస్తుడని , ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్నాడని బయటపడింది. దీంతో ఇతనిని అరెస్టు చేసి , చోరీ చేసి రహస్య ప్రదేశంలో భద్రపరిచిన 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి రవిచంద్ర తెలిపారు. ద్విచక్ర వాహనదారులు వారి వాహనాలను నిలుపుదల చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐ వి.కృష్ణబాబు, ఎస్సై షేక్ జబీర్ , ఏఎస్ఐలు ఎన్వి సంపత్ కుమార్ , ఎన్ రాజేంద్రప్రసాద్ , కానిస్టేబుల్లు కే. సత్యనారాయణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్లు... 200 దొంగతనాలు

మెదక్: సంగారెడ్డి జిల్లా జిన్నారం పోలీసులు 200లకు పైగా చోరీలు చేసిన ఘరానా దొంగను అరెస్టు చేశారు. తాళలు ఉన్న ఇళ్లు లక్ష్యంగా చోరీలు చేయడం, మారు వేషాలతో తప్పించుకు తిరగడం ఈ దొంగకు పరిపాటి. దీంతో పాటు చోరీ తర్వాత బట్టలు మార్చుకుని జనంలో కలిసిపోతుంటాడు.తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా పట్టపగలే వరుస చోరీలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న ఘరానా దొంగను సంగారెడ్డి జిల్లా జిన్నారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అతడు ఇప్పటివరకు రాష్ట్రంలోని పలు జిల్లాలో 200 లకి పైగా ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడ్డాడు. కాగా ఇళ్లల్లో దొంగతనాలు చేసి పోలీసుల కళ్లుగప్పి మారువేషాల్లో తిరుగుతుంటాడు.జిన్నారం సీఐ సుదీర్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం వారం రోజుల కిందట గుమ్మడిదలకు చెందిన చిలుముల రవీందర్ రెడ్డి దంపతులు ఇంటికి తాళం వేసి పూజకు వెళ్లి తిరిగొచ్చేలోపే ఇంట్లో చోరీ జరిగి 31 తులాల బంగారం ఆభరణాలు దుండగులు ఎత్తుకెళ్లారు. దీంతో బాధితులు పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ కేసును నమోదు చేసుకున్న పోలీసులు సవాలుగా తీసుకొని ఒక టీంగా ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల దర్యాప్తులో భాగంగా నిందితుడు గుమ్మడిదలలో చోరీ చేసిన బంగారాన్నిచార్మినార్ లోని ఓ దుకాణంలో కరిగించి 24 క్యారెట్ ల బంగారు బిస్కెట్ తీసుకున్నాడు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడు హమీద్ సయ్యద్ అలియాస్ అహ్మద్ (42)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి బంగారు బిస్కెట్ తో పాటు చరవాణి, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని విచారించగా పలు విషయాలు బయటపడ్డాయివరంగల్ జిల్లాకు చెందిన హమీద్ సయ్యద్ అలియాస్ అహ్మద్ అనే వ్యక్తి హైదరాబాద్ లోని చార్మినార్ నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడు 15 సంవత్సరాలుగా పగటి పూట తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నాడు. నిందితునిపై తెలంగాణలోని పలు జిల్లాలో సుమారు 150 నుంచి 200 దొంగతనాల కేసులు నమోదయ్యాయని విచారణలో అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు పోలీసులకు దొరకాకుండా ఇళ్లలో దొంగతనం చేసిన తర్వాత తాను వేసుకున్న బట్టలు తీసివేసి తన వెంట తెచ్చుకున్న వేరే బట్టలు వేసుకొని ప్రజల్లో కలిసిపోతాడన్నారు. ఈ విధంగా పోలీసులను తప్పుదోవ పట్టిస్తాడు.ఇప్పటివరకు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 56, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 22, రాచకొండ పరిధిలో 09, ఆదిలాబాద్ జిల్లాలో 10, సంగారెడ్డి జిల్లాలో 07, నిజామాబాద్ జిల్లాలో 05, వరంగల్ జిల్లాలో 02, కరీంనగర్ లో 08, సిద్దిపేటలో 01, మెదక్ లో 01చొప్పున కేసులు నమోదయినట్లు గుర్తించారు. ఈ కేసును వారం రోజుల్లోనే ఛేదించి నిందితుడిని పట్టుకున్న ఎస్ఐ, సిబ్బందిని సీఐ అభినందించారు.

# గవర్నర్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఫార్ములా ఈ రేసు ఉచ్చు బిగుస్తున్నది. తన శాఖ నుంచి పెద్ద మొత్తంలో నగదు విడుదల చేసినట్లుగా గుర్తించి ఈ కేసును నమోదు చేశారు. అయితే ఈ కేసును రేవంత్ సర్కారు సీరియస్ గా తీసుకుంది. కొంతకాలంగా కేటీఆర్ అరెస్టు ఖాయమంటూ ప్రచారం జరుగుతున్నది. ఇదిలా ఉంటే సోమవారం ఈ కేసు విషయంలోనే కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని అధికార పక్షం ఆరోపిస్తున్నది. కేంద్ర పెద్దలను కలిసి వారి నుంచి రక్షణ పొందనున్నారని తెలిసింది. దీనిపై మంత్రులు సీతక్క, పొన్నం, పొంగులేటి సహా పలువురు నేతలు కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి బీ టీమ్ బీఆర్ఎస్ అని కవిత విడుదల విషయంలోనూ అదే జరిగిందంటూ చెప్పుకొచ్చారు. గవర్నర్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కేటీఆర్ కూడా ముందుగానే ఢిల్లీకి చేరుకున్నారు.. కేంద్రంలో కీలకంగా ఉన్న కొందరు వ్యక్తులను కలిసినట్లుగా కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. కేసుల మాఫీకే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లాడని ఎద్దేవా చేశారు.ఇక గవర్నర్ నిర్ణయంపైనే అందరి దృష్టి నెలకొని ఉంది. మంత్రిగా పని చేసిన కేటీఆర్ ను అరెస్ట్ చేయాలంటే ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ 17 ఏ ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే గవర్నర్ కు ఒక లేఖ రాసింది. అయితే అటార్నీ జనరల్ ను సంప్రదించిన అనంతరమే గవర్నర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇక వీరిద్దరు ఈవిషయంలో కేంద్రాన్ని సంప్రదించిన తర్వాతే తుది ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంటుంది. అయితే గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై చర్చ జోరుగా సాగుతున్నదిగతంలో రాష్ట్రంలో ఉన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ కేటీఆర్ కు సహకరిస్తుందా.. లేదా అనేది అనుమానంగానే ఉంది. ఇప్పటికే కవిత విడుదల సమయంలో బీజేపీ సహకరించిందనే టాక్ వినిపించింది. ఇక చట్టం తన పని తాను చేసుకోనివ్వకుండా కేటీఆర్ అరెస్టును ఆపితే బీజేపీకి ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది.అయితే, బీఆర్ఎస్ విలీనంపై ఏదైనా నిర్ణయం జరిగితే నే కేటీఆర్ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలా కాకుంటే కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఆదేశిస్తే బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలే అవకాశం ఉంది. ఏదేమైనా గవర్నర్ ఆదేశాలు రెండు, మూడు రోజుల్లో ఉండొచ్చని తెలుస్తున్నది. ఏదేమైనా ఫార్ములా ఈ రేసు కేసును రేవంత్ సర్కారు వదిలేలా లేదు.ఇక, ఇప్పటికే దూకుడుగా ముందుకు వెళ్తున్న ఏసీబీ ఈ కేసును మరింత సీరియస్ గా తీసుకుంది. ఈ కేసులో కేటీఆర్ అరెస్టు దాదాపు ఖాయమని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇదే జరిగితే బీఆర్ఎస్ కు పెద్ద దెబ్బ తగిలినట్లేనని భావిస్తున్నది.

# ఏడు నెలల 10 రోజుల్లో రూ.12 లక్షల కోట్ల పన్ను

ముంబై: దేశంలోని పన్ను చెల్లింపుదారులు తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తున్నారు. అంతేకాకుండా పన్నుల చెల్లింపు విషయంలోనూ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నారు. గణాంకాలను పరిశీలిస్తే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 224 రోజుల్లో ప్రతి గంటకు సగటున రూ.225 కోట్లు జమ అయ్యాయి. అంటే ఏడు నెలల 10 రోజుల్లో రూ.12 లక్షల కోట్లకు పైగా పన్ను జమ అయింది. ఇందులో రూ. 5 లక్షల కోట్లకు పైగా కార్పొరేట్ పన్ను, రూ. 6.50 లక్షల కోట్ల కంటే ఎక్కువ నాన్-కార్పొరేట్ పన్నులు ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్ను రూపంలో ప్రభుత్వ ఖజానాలో ఎంత డబ్బు పెట్టుబడి పెట్టారో కూడా ఈ కథనంలో చూద్దాంఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి నవంబర్ 10 వరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 15.41 శాతం పెరిగి రూ.12.11 లక్షల కోట్లకు చేరుకున్నాయి. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (అःఆ) డేటా ప్రకారం? ఇందులో రూ. 5.10 లక్షల కోట్ల నికర కార్పొరేట్ పన్ను, రూ. 6.62 లక్షల కోట్ల నాన్-కార్పొరేట్ పన్ను (వ్యక్తులు, హెచ్ యూఎఫ్ లు, సంస్థలు చెల్లించే పన్నులతో సహా) ఉన్నాయి. ఇతర పన్నుల కింద రూ.35,923 కోట్లు వచ్చాయి. డేటా ప్రకారం.. ఏప్రిల్ నుండి నవంబర్ 10 వరకు స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 21.20 శాతం పెరిగి రూ.15.02 లక్షల కోట్లకు చేరుకున్నాయి.ఈ కాలంలో రూ. 2.92 లక్షల కోట్ల విలువైన రీఫండ్‌లు జారీ చేయబడ్డాయి. ఇది ఏడాది క్రితం కంటే 53 శాతం ఎక్కువ. రీఫండ్‌ల కోసం సర్దుబాటు చేసిన తర్వాత, నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు (కార్పొరేట్, నాన్-కార్పొరేట్, ఇతర పన్నులతో సహా) సుమారు రూ. 12.11 లక్షల కోట్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ. 10.49 లక్షల కోట్ల కంటే 15.41 శాతం ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.22.12 లక్షల కోట్లు సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే 13 శాతం ఎక్కువ. అదే సమయంలో, ప్రభుత్వం 2024 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్థూల పన్ను ఆదాయాన్ని రూ. 34.4 లక్షల కోట్లకు సవరించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనా కంటే దాదాపు రూ. 1 లక్ష కోట్లు ఎక్కువ. 2025ఆర్థిక సంవత్సరం అంచనాలకు సంబంధించి, ప్రభుత్వం 11.7 శాతం పెరుగుదలతో రూ. 38.4 లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. పన్నుల ద్వారా రాబడి లక్ష్యం ఆదాయపు పన్నులో 16.1 శాతం పెరుగుదల, కార్పొరేట్ పన్నులో 10.5 శాతం పెరుగుదల , కస్టమ్ డ్యూటీలో 8.7 శాతం పెరుగుదల కనిపిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాలతో పోలిస్తే, జీఎస్టీ వసూళ్ల లక్ష్యం 11 శాతం పెరిగి రూ.10.6 లక్షల కోట్లకు చేరుకుంది

# వారణాసిలో సాయిబాబా వివాదం

కాశీ: తిరుపతి లడ్డూ వివాదం కొనసాగుతుండంగానే... దేశంలో మరో వివాదం తెరమీదకు వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లో సాయిబాబా విగ్రహాల తొలగింపు ఇప్పుడు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అసలు ఏం జరుగుతుంది.. ఎందుకు విగ్రహాలు తొలగిస్తున్నారో తెలియాలంటే ఈ వార్తా కథనం చదవాల్సిందే. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో 14 ఆలయాల్లోని సాయిబాబా విగ్రహాలను 'సనాతన్ రక్షక్ సేన' అనే సంస్థ తొలగించింది. మరి కొందరు సాయిబాబా విగ్రహాలకు ముసుగులు వేశారు. అజయ్ శర్మ అనే వ్యక్తి ఈ సనాతన్ రక్షక్ సేనకు నాయకత్వం వహిస్తు న్నారు. అయితే వారణాసిలోని మరో 28 ఆలయాల్లోని సాయిబాబా విగ్రహాలను తొలగించడమే లక్ష్యంగా ఈ సంస్థ ముందుకు సాగుతోంది. సాయి బాబా విగ్రహాల తొలగింపుపై అజయ్ శర్మ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "సాయిబాబా భక్తులు ఆయనకు సంబంధించిన దేవాలయంలో మాత్రమే పూజలు చేయాలి. సనాతన ధర్మం గురించి తెలియని కొందరు ఇతర దేవాలయాల్లో సాయిబాబా విగ్రహాలను ప్రతిష్టించారు. చనిపోయిన వ్యక్తి విగ్రహం.. గుడిలో ఉండకూడదు. సనాతన ధర్మంలో ఇది లేదు. సూర్యుడు, విష్ణువు, శివుడు,శక్తి, గణేశుడు.. ఈ ఐదుగురు దేవుళ్లను, దేవతా విగ్రహాలను మాత్రమే ఆలయంలో ప్రతిష్టించి పూజించాలి. మరో వైపు ఈ అంశంపై శంకరాచార్య స్వామి స్వరూ పానంద సరస్వతి కూడా స్పందించారు. సాయిబాబా హిందూ దేవుడు కాదు. ప్రాచీన గ్రంథాలలో సాయి బాబా పేరు ప్రస్తావన లేదు. అసలు సాయిబాబా ఎవరు? ఆయన భగవంతుడు కాదు. మీరు పూజ చేయాలను కుంటే ఇంట్లోనో.. మరోచోటనో పెట్టి పూజించండి. హిందూ దేవతామూర్తుల విగ్రహాలు ఉన్న చోట సాయిబాబా విగ్రహాలు పెట్టడాన్ని మేం వ్యతిరేకిస్తున్నాం" అని ఆయన అన్నారు. సాయిబాబాను పూజించేందుకు తాము వ్యతిరేకం కాదని సనాతన్ రక్షక్ సేన సభ్యులు కూడా తెలిపారు. హిందూ దేవుళ్ల ఆలయాల్లో సాయిబాబా విగ్రహాలను పెట్టేందుకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు సాయి బాబా విగ్రహాల తొలగింపుపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వివాదం చర్చనీ యాంశమైంది. ఇది రాజకీయంగా కూడా విమర్శలకు తావిస్తోంది. పలువురు రాజకీయ నాయకులు, సాయిబాబా భక్తులు ఈ చర్యలను ఖండించారు. బీజేపీతో పాటు.. ప్రతిపక్ష కాంగ్రెస్ ఈ చర్యను వ్యతిరేకించాయి. 19వ శతాబ్దినాటి సాధువు అయిన సాయిబాబాను అగౌరవపరిస్తే సహించేది లేదంటూ హెచ్చరించాయి. సాయిబాబాను అవమానిస్తే సహించేది లేదని మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బావన్‌కుళె అన్నారు. సాయి విగ్రహాల తొలగింపు కార్యక్రమాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. సాయిబాబాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న వారిపై షిర్డీ సాయి సంస్థాన్ ట్రస్ట్ కేసులు పెట్టింది. ఇప్పటివరకు నాలుగు చోట్ల ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతోపాటు సోషల్ మీడియాలో సాయిబాబాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తుండడంపై మహారాష్ట్ర సైబర్ క్రైం విభాగానికి ఫిర్యాదు చేశారు. అయోధ్య రామ మందిర నిర్మాణానికి షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ నుంచి నిధులు ఇవ్వలేదంటూ మరో వివాదం సోషల్ మీడియాలో కొనసాగుతోంది. అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి నిధులు ఇవ్వలేదంటూ గత కొన్ని రోజులుగా కొందరు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. మీడియాలో గత కొన్ని నెలలుగా వైరల్ అవుతోంది. షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ నిధులను హిందూ ఆలయాలకు కాకుండా మరో మతానికి ఇస్తున్నారని కొందరు పోస్ట్ చేసిన వీడియో వివాదంగా మారింది.

# 7 ఇన్నింగ్స్‌ల్లో 91 పరుగులు.. చిన్న ధోనీకి ఏమైంది..?



టీమిండియా బిగ్ హిట్టర్, టీ20 సెన్సేషన్ రింకూ సింగ్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. సౌతాఫ్రికా పర్యటనలో రింకూ సింగ్ వరుసగా మూడు టీ20ల్లో విఫలమయ్యాడు.
తొలి టీ20లో 11 పరుగులే చేసిన రింకూ సింగ్.. రెండో టీ20లో 9.. బుధవారం జరిగిన మూడో టీ20లో 8 పరుగులే చేశాడు.
సెంచూరియన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో రింకూ సింగ్ బ్యాటింగ్ చేసిన విధానం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. అలవోకగా బంతిని బౌండరీ బయటకు పంపించే రింకూ సింగ్.. ఫుల్ టాస్ ఆడేందుకు కూడా తడబడ్డాడు. బంతిని కనెక్ట్ చేయలేక సతమతమయ్యాడు. చివరకు యార్కర్ బంతిని ఆడలేక క్లీన్ బౌల్డ్ అయ్యాడు.
రింకూ సింగ్ తన చివరి 7 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 91 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో రింకూ సింగ్‌కు ఏమైందని అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో మంచి ఫినిషర్‌గా గుర్తింపు పొందిన రింకూ సింగ్.. చిన్న ధోనీగా ప్రశంసలు అందుకున్నాడు. కానీ గత కొద్దీ రోజులుగా ఆ స్థాయిలో రాణించలేకపోతున్నాడు.
అయితే స్థిరంగా బ్యాటింగ్ చేసే అవకాశం రాకపోవడం వల్లే రింకూ సింగ్ తడబడుతున్నాడని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. రింకూ సింగ్ సాధారణంగా ఐదు, ఆరు స్థానాల్లో బ్యాటింగ్ చేస్తుంటాడు. కొన్నిసార్లు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగుతాడు. చివర్లో వచ్చి విలువైన పరుగులు చేయడమే రింకూ సింగ్ బాధ్యత. కానీ గత కొన్ని రోజులుగా రింకూ సింగ్ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాడు. వీలైనంత త్వరగా రింకూ సింగ్ ఫామ్ అందుకోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు.
ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 11 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో నాలుగు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. తిలక్ వర్మ (56 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లతో 107) అజేయ శతకంతో చెలరేగగా.. అభిషేక్ శర్మ(25 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో ఆండిలే సిమలనె, కేశవ్ మహరాజ్ రెండేసి వికెట్లు తీయగా.. మార్కో జాన్సెన్ ఓ వికెట్ పడగొట్టాడు.
అనంతరం లక్ష్యఛేదనకు దిగిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 208 పరుగులే చేసి ఓటమిపాలైంది. చివర్లో విధ్వంసకర హాఫ్ సెంచరీతో మార్కో జాన్సెన్(17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 54) పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. హెన్రీచ్ క్లాసెన్(22 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 41) ధాటిగా ఆడాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ మూడు వికెట్లు తీయగా.. వరుణ్ చక్రవర్తి రెండు వికెట్లు పడగొట్టాడు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌కు తలో వికెట్ దక్కింది.

# ఒకే ఇన్నింగ్స్‌లో ఇద్దరు ట్రిపుల్ సెంచరీలు..



రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్ మ్యాచ్‌ల్లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇద్దరు గోవా బ్యాటర్లు అజేయ ట్రిపుల్ సెంచరీలతో చెలరేగారు.
స్నేహల్ కౌతంకర్ 215 బంతుల్లో 45 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 314 పరుగులు చేయగా.. కశ్యప్ బాక్లే 269 బంతుల్లో 39 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 300 పరుగులు చేశారు. స్నేహల్, కశ్యప్ మూడో వికెట్‌కు అజేయమైన 606 పరుగులు జోడించి రంజీ ట్రోఫీ చరిత్రలోనే ఏ వికెట్‌కైనా అత్యధిక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు.
స్నేహల్, కశ్యప్ ట్రిపుల్ సెంచరీలతో విరుచుకుపడటంతో గోవా తొలి ఇన్నింగ్స్‌లో (93 ఓవర్లలోనే) రెండు వికెట్ల నష్టానికి 727 పరుగులు చేసింది. అంతకుముందు అరుణాచల్ ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 84 పరుగులకు ఆలౌటైంది. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. 643 పరుగులు వెనుకపడి సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన అరుణాచల్ ప్రదేశ్ ఈ ఇన్నింగ్స్‌లోనూ పేలవ ప్రదర్శన కొనసాగించి 92 పరుగులకు చాపచుట్టేసింది. ఫలితంగా గోవా ఇన్నింగ్స్ 551 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.
ఈ మ్యాచ్‌లో విశేషాలు.. నమోదైన రికార్డులు..
రంజీ ట్రోఫీ చరిత్రలో ఒకే ఇన్నింగ్స్‌లో ఇద్దరు ట్రిపుల్ సెంచరీలు చేయడం ఇది రెండో సారి మాత్రమే.
1989లో గోవాతో జరిగిన మ్యాచ్‌లో తమిళనాడుకు చెందిన డబ్ల్యూవీ రామన్, అర్జున్ క్రిపాల్ సింగ్ ఒకే ఇన్నింగ్స్‌లో ట్రిపుల్ సెంచరీలు చేశారు.
స్నేహల్, కశ్యప్ మూడో వికెట్‌కు అజేయమైన 606 పరుగులు జోడించి రంజీ ట్రోఫీ చరిత్రలోనే ఏ వికెట్‌కైనా అత్యధిక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఈ మ్యాచ్‌లో గోవా చేసిన స్కోర్ (727/2) రంజీ ట్రోఫీ ప్లేట్ డివిజన్ చరిత్రలో రెండో అత్యధిక స్కోర్‌గా నమోదైంది.
రంజీ ట్రోఫీ ప్లేట్ డివిజన్ చరిత్రలో అత్యధిక స్కోర్ మేఘాలయ చేసింది. 2018 సీజన్‌లో సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో మేఘాలయ 826 పరుగులు చేసింది.
ఈ మ్యాచ్‌లో గోవా చేసిన స్కోర్ (727/2) యావత్ రంజీ ట్రోఫీ చరిత్రలోనే తొమ్మిదో అత్యధిక స్కోర్‌గా రికార్డైంది.
ఈ మ్యాచ్‌లో స్నేహల్ చేసిన ట్రిపుల్ సెంచరీ మూడో వేగవంతమైన ట్రిపుల్ సెంచరీగా (205 బంతుల్లో) రికార్డైంది.
రంజీల్లో ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ రికార్డు తన్మయ్ అగర్వాల్ పేరిట ఉంది. తన్మయ్ గత రంజీ సీజన్‌లో 147 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించాడు.

# ట్రిపుల్ సెంచరీతో దుమ్మలేపిన RCB బ్యాటర్




ఐపీఎల్ మెగా ఆక్షన్ కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్ మహిపాల్ లోమ్రోర్ ట్రిపుల్ సెంచరీతో విధ్వంసం సృష్టించాడు. రంజీ ట్రోఫీలో రాజస్థాన్ తరపున ఆడుతున్న ఈ యువ క్రికెటర్ ఉత్తరాఖండ్ పై ట్రిపుల్ సెంచరీ చేశాడు.
83 స్ట్రైక్ రేట్‌తో కేవలం 360 బంతుల్లో 300 పరుగులు చేయడం విశేషం. అతని ఇన్నింగ్స్ లో 25 ఫోర్లు, 13 సిక్సర్లు ఉన్నాయి. అతని ఇన్నింగ్స్ తో రాజస్థాన్ తమ తొలి ఇన్నింగ్స్ లో 700 పరుగుల మార్క్ అందుకుంది.
2024 ఐపీఎల్ సీజన్ లో లోమ్రోర్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడాడు. అతన్ని 2025 ఐపీఎల్ సీజన్ కోసం రిటైన్ చేసుకోలేదు. అతని ట్రిపుల్ సెంచరీతో ఆర్సీబీ ఈ యువ ఆటగాడిని %=వీ% కార్డు ఉపయోగించి తీసుకునే అవకాశం కనిపిస్తుంది. ఐపీఎల్ లో ఆర్సీబీ తరపున మహిపాల్.. 10 మ్యాచ్‌ల్లో 183 స్ట్రైక్ రేట్ తో 125 పరుగులు మాత్రమే చేశాడు. మిడిల్ ఆర్డర్ లో పవర్ హిట్టర్ కోసం వెతుకుతున్న ఆర్సీబీ.. ఈ యువ ఆటగాడిని తీసుకుంటుందో లేదో చూడాలి. సౌదీ అరేబియాలోని జెడ్డాలో నవంబర్ 24, 25 తేదీల్లో ఐపీఎల్ మెగా ఆక్షన్ జరుగుతుంది.
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల వివరాలను ఇటీవలే వెల్లడించింది. టీమిండియా స్టార్ బ్యాటర్, ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, యంగ్ బ్యాటర్ రజత్ పాటిదార్, బౌలర్ యశ్ దయాల్?ను ఆర్సీబీ రిటైన్ చేసుకుంది. విరాట్ కోహ్లీకి రూ.21 కోట్లు, రజత్ పాటిదార్?కు రూ.11 కోట్లు, యశ్ దయాల్?కు రూ.5 కోట్లు చెల్లించింది. ఈ ముగ్గురి కోసం ఆర్సీబీ తమ పర్స్?లోని రూ.37 కోట్లు కేటాయించింది. మిగిలిన రూ.83 కోట్లతో ఆర్సీబీ మెగా వేలానికి వెళ్లనుంది.

# తలకు గాయం.. అప్‌డేట్ ఇచ్చిన తిలక్ వర్మ!



సౌతాఫ్రికాతో మూడో టీ20లో గెలుపు కోసం టీమిండియా ఆఖరి వరకు పోరాడాల్సి వచ్చింది. భారీ స్కోరు సాధించినా.. చివరి ఓవర్ వరకు ఆతిథ్య జట్టు గట్టిపోటీనిచ్చింది.
దీంతో భారత బౌలర్లతో పాటు ఫీల్డర్లు కూడా తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈ క్రమంలో టీమిండియా సెంచరీ హీరో తిలక్ వర్మ గాయపడ్డాడు.
ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఆఖరి ఓవర్ వేశాడు. అప్పటికే జోరు మీదున్న ప్రొటీస్ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ మార్కో జాన్సెన్.. అర్ష్‌దీప్ బౌలింగ్‌లో రెండో బంతికి కవర్స్ మీదుగా భారీ సిక్సర్ బాదాడు. అయితే, ఆ బంతిని అందుకునే క్రమంలో బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న తిలక్ వర్మ.. క్యాచ్ అందుకునే క్రమంలో కిందపడ్డాడు.
తిలక్ తల నేలకు బలంగా తాకినట్లు
ఫలితంగా క్యాచ్ మిస్ కావడమే గాక.. తిలక్ తల నేలకు బలంగా తాకినట్లు రీప్లేలో కనిపించింది. దీంతో భారత శిబిరంలో కలకలం రేగింది. వెంటనే ఫిజియో వచ్చి తిలక్‌ను పరిస్థితిని పర్యవేక్షించాడు. మరోవైపు... ఈ సిక్సర్‌తో జాన్సెన్ యాభై పరుగుల మార్కును పూర్తి చేసుకుని.. టీమిండియాపై ఫాస్టెస్ట్ ఫిఫ్టీ(16 బంతుల్లో) నమోదు చేసిన తొలి సౌతాఫ్రికా ప్లేయర్‌గా నిలిచాడు.
ఇదిలా ఉంటే.. తిలక్ వర్మ గాయంపై అభిమానుల్లోనూ ఆందోళన నెలకొంది. అతడు తదుపరి మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడో లేదోనన్న సందేహాల నడుమ.. పోస్ట్ మ్యాచ్ ప్రజెంటేషన్‌లో తిలక్ వర్మ తన గాయంపై అప్‌డేట్ అందించాడు.
నేను బాగానే ఉన్నాను
"నేను బాగానే ఉన్నాను. క్యాచ్ అందుకునేటపుడు వెలుతురు కళ్లలో పడి.. బంతిని పట్టుకోవడం సాధ్యం కాలేదు. ఏదేమైనా మేము గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది" అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. అదే విధంగా.. తాను విధ్వంసకర శతకం బాదడంలో క్రెడిట్ మొత్తం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో పాటు కోచ్ వీవీఎస్ లక్ష్మణ్‌కు ఇవ్వాలని తిలక్ అన్నాడు.
107 పరుగులు
ఈ మ్యాచ్‌లో మూడో నంబర్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం ఇచ్చినందుకు సూర్యకు ధన్యవాదాలు తెలిపాడు. కాగా సెంచూరియన్ వేదికగా బుధవారం నాటి మ్యాచ్‌లో తిలక్ వర్మ 56 బంతుల్లోనే 8 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో ఏకంగా 107 పరుగులు సాధించాడు. ఆఖరి వరకు అజేయంగా నిలిచి భారత్ 219 పరుగులు స్కోరు చేయడంలో కీలకంగా వ్యవహరించాడు.
ఇక లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 208 పరుగుల వద్ద నిలిచి.. పదకొండు పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇదిలా ఉంటే.. ఈ మ్యాచ్‌లో తిలక్.. అర్ష్‌దీప్ బౌలింగ్‌లో హెన్రిచ్ క్లాసెన్(41)క్యాచ్ అందుకుని మ్యాచ్‌ను మలుపు తిప్పడంలో దోహదపడ్డాడు.

# రివర్స్ స్వీప్‌తో సిక్సర్.. పాక్ పేసర్లకు దడ పుట్టించిన మ్యాక్స్‌వెల్



ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఎప్పుడు ఎలా ఆడుతాడో తెలియదు. క్రీజులో కుదురుకున్నాడంటే మాత్రం భారీ షాట్లతో విరుచుకుపడుతాడు.
స్పిన్నర్లను ముప్పతిప్పలు పెడుతూ రివర్స్ స్వీప్, స్వీప్ షాట్లతో బౌండరీల మోత మోగిస్తాడు. ఈమధ్య పెద్దగా రాణించని మ్యాక్స్‌వెల్ టీ20 మ్యాచ్‌లో తన స్టయిల్లో రెచ్చిపోయాడు.
పాకిస్థాన్ పేస్ బౌలర్లను ఊచకోత కోస్తూ స్కోర్ బోర్డును ఉరికించాడు. ముఖ్యంగా పాక్ ప్రధాన పేసర్ షాహీన్ అఫ్రిదిని లక్ష్యంగా చేసుకొని మ్యాక్సీ ఓ రేంజ్‌లో చెలరేగాడు. బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియంలో మ్యాక్సీ విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. ఉన్నంత సేపు పాక్ బౌలర్లను వణికించాడు. యువ పేసర్ నసీం షా వేసిన రెండో ఓవర్లో ఆసీస్ చిచ్చరపిడుగు 4, 0, 4, 4, 4 బాదాడు.
ఆ తర్వాత హ్యారిస్ రవుఫ్‌కు చుక్కలు చూపిస్తూ ఒక ఫోర్, 2 సిక్సర్లు బాదాడు. ఇక.. షాహీన్ అఫ్రిదికి కూడా ఆసీస్ ఆల్‌రౌండర్ దడ పుట్టించాడు. అతడు వేసిన 4 వ ఓవర్లో రివర్స్ స్వీప్ ద్వారా బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు మ్యాక్సీ. ఆ షాట్ చూసిన అఫ్రిది ఇదేం విధ్వంసం రా బాబు అని తల పట్టుకున్నాడు. ప్రస్తుతం మ్యాక్సీ సుడిగాలి ఇన్నింగ్స్ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. స్వదేశంలో పాకిస్థాన్‌కు పెద్దగా పోటీ ఇవ్వలేక వన్డే సిరీస్ కోల్పోయిన ఆస్ట్రేలియా టీ20 సిరీస్ పట్టేయాలనే పట్టుదలతో ఉంది.

# నేను అమ్మాయినే.. ఇక మనం కోర్టులో కలుద్దాం



పారిస్ ఒలింపిక్స్ నుంచి మీడియాలో మార్మోగిన పేరు ఇమనె ఖెలిఫ్ (%×ఝుఅవ ఖష్ట్రవశ్రీఱట%). వివాదాస్పద బాక్సర్‌గానే విశ్వక్రీడల్లో పసిడి పతకం కొల్లగొట్టిన ఇమనె మరోసారి వార్తల్లో నిలిచింది.
అల్జీరియాకు చెందిన ఆమె పురుష లక్షణాలున్న బాక్సర్ అని అంతర్జాతీయ మీడియా మళ్లీ కోడై కూస్తోంది. ఫ్రాన్స్ జర్నలిస్ట్ ఒకరు 'ఇమనె అమ్మాయి కాదు అబ్బాయి. అందుకు సాక్ష్యం ఇదుగో' అంటూ కీలకమైన వైద్య పరీక్షల నివేదికను బహిర్గతం చేయడమే అందుకు కారణం. దాంతో, తనను కావాలనే ఇరుకున పెడుతున్నారంటూ సదరు జర్నలిస్ట్‌పై ఇమనె మండిపడింది.
తాజాగా ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఇమనె తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న వాళ్లను కోర్టును ఈడుస్తానని హెచ్చరించింది. మీడియాలో తనపై వస్తున్న కథనాలు చూసి బాధగా ఉందని ఇంటర్వ్యూలో ఇమనె చెప్పింది. 'నా గురించి తప్పుడు వార్తలు ప్రచారం చేసిన ఫ్రాన్స్ జర్నలిస్ట్‌తో పాటు మనమంతా కోర్టులో కలుద్దాం. అక్కడే తేల్చుకుందాం' అని ఇమనె అంది.
ఇక నిజానిజాలు తెలియకుండా తనపై ఆరోపణలు చేస్తున్న ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనీపై కూడా ఈ అల్జీరియా బాక్సర్ విరుచుకుపడింది. 'చాలామంది రాజకీయనాయకులు, దేశాధ్యక్షులు నిజమైన ఆధారాలు లేకుండానే నోటికొచ్చింది మాట్లాడుతుంటారు' అని ఘాటు వ్యాఖ్యలు చేసింది ఇమనె.
టెస్టోస్టిరాన్ లక్షణాలు
నిరుడు ప్రపంచ చాంపియన్‌షిప్స్ ముందు నిర్వహించిన 'లింగ పరీక్ష'లో ఇమనె ఫెయిల్ అయింది. ఆమెలో టెస్టోస్టిరాన్ హార్మోన్ లక్షణాలు అధికంగా ఉండడంతో అమ్మాయిల విభాగంలో పోటీ పడేందుకు నిర్వాహకులు అనుమతించలేదు. కానీ, ఐఓసీ మాత్రం ఖెలెఫ్‌ను పారిస్ ఒలింపిక్స్‌లో ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒలింపిక్స్‌లో 66 కిలోల విభాగంలో పోటీ పడిన ఇమనె తొలి బౌట్ నుంచే ప్రత్యర్థులను బెంబేలెత్తించింది. ఏడు అడుగుల ఎత్తు ఉండే ఇమనె పంచ్ ధాటికి రింగ్‌లో ఎవరూ నిలువలేకపోయారు. అయితే.. 16వ రౌండ్ మ్యాచ్‌లో ఇమనె ఖెలిఫ్ కేవలం 46 సెకన్లలోనే ఇటలీ బాక్సర్‌ను యాంజెల కరిని(%ూఅస్త్రవశ్రీఝ ఝుతీఱఅఱ%)ని ఓడించింది. దాంతో, రింగ్‌లో తనను ఓ అబ్బాయి కొడుతున్నాడని, ఖెలిఫ్ అమ్మాయి కాదని యాంజెల వాపోయింది. అంతేకాదు ఇక తాను ఫైట్ చేయలేనంటూ ఆమె వైదొలిగిన విషయం తెలిసిందే.

# కమ్ బ్యాక్‌లో అదరగొట్టిన షమీ..



బెంగాల్-మధ్యప్రదేశ్ మధ్య జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో మహ్మద్ షమీ ఇంతకు ముందు ప్రదర్శనను కనబరిచాడు. బెంగాల్ జట్టు తరపున ఆడుతున్న షమీ.. మొదటి రోజు వికెట్ సాధించకపోయినప్పటికీ, రెండో రోజు అద్భుతంగా బౌలింగ్ చేసి నాలుగు వికెట్లు పడగొట్టాడు.
360 రోజుల విరామం తర్వాత, ప్రొఫెషనల్ మ్యాచ్ ఆడేందుకు తిరిగి వచ్చాడు. ఇది అతని పునరాగమన మ్యాచ్.
మహ్మద్ షమీ మొత్తం19 ఓవర్లు వేశాడు. అందులో 4 ఓవర్లు మెయిడిన్లు. 54 పరుగులు వెచ్చించి 4 వికెట్లు పడగొట్టాడు.
ఈ ప్రదర్శన ఆధారంగా షమీ.. టీమిండియాలో పునరాగమనంపై ఆశలు సజీవంగా ఉంచుకున్నాడు. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ లో భాగంగా.. భారత్-ఆస్ట్రేలియా మధ్య నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా తొలి టెస్ట్ జరుగనుంది. కాగా.. ఈ టెస్ట్ సిరీస్ లో షమీ చోటు దక్కాలని కోరుకుంటున్నాడు. ఒకవేళ జట్టులో భాగమైతే ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు తోడవ్వనున్నాడు.
ఆస్ట్రేలియా గడ్డపై షమీ రికార్డు అద్భుతంగా ఉంది. షమీ 8 మ్యాచ్‌ల్లో 31 వికెట్లు తీశాడు. మహ్మద్ షమీ 2023 నవంబర్ 19న టీమిండియా తరపున చివరి మ్యాచ్ ఆడాడు. అది 2023 వన్డే ప్రపంచకప్‌లో ఫైనల్. ఆ మ్యాచ్ తర్వాత అతను క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. అతనికి కాలికి శస్త్రచికిత్స జరగడంతో కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. తాజాగా.. ఇప్పుడు అతను మైదానంలోకి అడుగుపెట్టాడు.. ఆడిన మొదటి మ్యాచ్‌లోనే 4 వికెట్లు తీసి తన సత్తా చూపించాడు. అయితే ఇప్పుడు తిరిగి భారత జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. షమీని ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ లో తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# టీ20ల్లో భారత్ విజృంభణ.. ఆస్ట్రేలియా రికార్డు సమం

దక్షిణాఫ్రికాతో నాలుగు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో భాగంగా.. నవంబర్ 13న సెంచూరియన్‌లో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 11 పరుగుల తేడాతో విజయం సాధించింది.
సౌతాఫ్రికాపై టీ20 ఇంటర్నేషనల్స్‌లో అత్యధిక విజయాలు నమోదు చేసిన భారత్.. ఆస్ట్రేలియాను సమం చేసింది. టీ20 ఇంటర్నేషనల్‌లో భారత్, ఆస్ట్రేలియా రెండు జట్లు 17-17 సార్లు దక్షిణాఫ్రికాను ఓడించాయి. దక్షిణాఫ్రికాపై ఆస్ట్రేలియా 25 మ్యాచ్‌ల్లో 17 విజయం సాధించగా.. భారత్ 30 మ్యాచ్‌ల్లో 17 సార్లు దక్షిణాఫ్రికాను ఓడించింది. ఈ జాబితాలో వెస్టిండీస్ మూడో స్థానంలో ఉంది. వెస్టిండీస్ 26 మ్యాచ్‌ల్లో 14 సార్లు దక్షిణాఫ్రికాను ఓడించింది. ఇంగ్లండ్ 26 మ్యాచ్‌ల్లో 12 సార్లు దక్షిణాఫ్రికాను ఓడించింది. దక్షిణాఫ్రికాను 22 మ్యాచ్‌ల్లో 12 సార్లు ఓడించిన పాకిస్థాన్ ఐదో స్థానంలో ఉంది. శ్రీలంక 18 మ్యాచ్‌ల్లో ఐదుసార్లు దక్షిణాఫ్రికాను ఓడించగా, న్యూజిలాండ్ 15 మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికాను ఒకసారి ఓడించింది. సెంచూరియన్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 219 పరుగులు చేసింది. తిలక్ వర్మ 56 బంతుల్లో 107 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.
అతడితో పాటు అభిషేక్ శర్మ 25 బంతుల్లో 50 పరుగులు చేశాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at **SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**

దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 208 పరుగులు మాత్రమే చేసింది. దీంతో.. భారత్ 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. మార్కో జాన్సన్ 17 బంతుల్లో 54 పరుగులు చేసి ఒక్కసారిగా మ్యాచ్‌ను తమ వైపు తిప్పినప్పటికీ.. చివరకు భారత్ గెలుపొందింది.